నమస్తే హైదరాబాద్

మీ గళం.. మా కలం...

NAMASTHE HYDERABAD | తెలుగు దిన పత్రిక | RNI No: APTEL/2012/45237

రంగారెడ్డి Rangareddy	శనివారం 07-11-2026 SATURDAY 07-11-2026	సంపుటి: 15 Volume: 15	సంచిక: 148 Issue : 148	పేజీలు : 8 Page's: 8	వెల: 3/- Rs: 3/-

మంచిమాట

బాధ కలిగినా, సంతోషం కలిగినా మనల్ని మనం కౌగిలించుకోలేం, మన భుజాలమీదపడి మనం ఏడవనూలేం. ఏ ఫీలింగ్స్‌కి అయినా 'మన' అనేవారు ఉండాలి. అందుకే ఆత్మీయుల్ని ఎప్పుడూ దూరం చేసుకోకూడదు.

కొడంగల్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి

మెగా ప్లాన్..

- సీఎం రేవంత్ రెడ్డి మూడు రోజుల కొడంగల్ పర్యటన ఖరారు
- సుమారు రూ.9100 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- రైతు మేళా, పరిశ్రమలు, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. నియోజకవర్గ రూపురేఖలను మార్చే లక్ష్యంతో సుమారు రూ.9,100 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టేందుకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా నవంబర్ 7, 8, 9 తేదీల్లో ఆయన కొడంగల్‌లో కీలక పర్యటన చేపట్టనున్నారు. ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగా భారీ ఎత్తున శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ముఖ్య మంత్రి పర్యటన షెడ్యూల్‌ను అధికారులు ఖరారు చేశారు. ఈ పర్యటనలో

మిగతా 2లో...

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు..

మంత్రి పొన్నం సీరియస్!



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ (డీఎం) వ్యవహారశైలిపై తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పంది ంచారు. కార్మికులతో సమావేశమైన సమయం లో డీఎం కుర్చీలో కూర్చోగా, కార్మికులు నేలపై కూర్చున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఘటనపై ఆయన పూర్తిస్థాయి విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, ఘటనకు బాధ్యులైన వారిపై

మిగతా 2లో...

'ఇది కేవలం ఓట్ల చోరీ కాదు

పౌరుల హక్కుల చోరీ'



న్యూ ఢిల్లీ :ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీ కార్డుతో ముడిపెట్టాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పుబట్టారు. దీని వెనుక పౌరుల ఓటు హక్కును, ప్రాథమిక హక్కులను కాలరాసి శాశ్వతంగా అధికారాన్ని అంటిపెట్టుకుని ఉండే లోతైన కుట్ర దాగి ఉందని ఆరోపించారు. బీజేపీకే మెజారిటీ వచ్చేలా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నారని, ఇప్పుడు అదే జాబితా ఆధారంగా ప్రజలకు సంక్షేమ

మిగతా 2లో...

బాలరాజు యాదవ్ అరెస్ట్.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ ఫైర్



హైదరాబాద్: (నమస్తే హైదరాబాద్): బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అరెస్టుపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. రాజకీయ విమర్శలకు పోలీసు కేసులతో బదులివ్వడం దుర్మార్గవ ని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరని హెచ్చరించారు.కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ భార్య ఇందుజా రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు బాలరాజు యాదవ్‌ను అరెస్టు చేశారు. ఆయనపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. కేటీఆర్, హరీశ్ రావులపై బల్మూర్ వెంకట్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బాలరాజు యాదవ్ ఇటీవల మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే ఆయనపై అట్రాసిటీ కేసు

మిగతా 2లో...

ఒక్క ఎకరం అమ్మినట్టు నిరూపించినా

ఊడిగం చేస్తా

- ప్రభుత్వానికి మాధవరం కృష్ణారావు సవాల్



హైదరాబాద్:కూకట్‌పల్లి భూముల వ్యవహారంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి బహిరంగ సవాల్ విసిరారు. కూకట్‌పల్లిలో తాము ఒక్క ఎకరం భూమి అమ్మినట్లు

మిగతా 2లో...

మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ

పాస్ ధరల్లో భారీ తగ్గింపు

- నెలవారీ కామన్ పాస్ ధర రూ.8,500 నుంచి రూ.4,000కి తగ్గింపు
- రోజువారీ పాస్ ధరను రూ.400 నుంచి రూ.275కి తగ్గించిన సర్కార్
- దీపావళి కానుక ఈ నెల 8 నుంచి అమలులోకి రానున్న కొత్త ధరలు



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. మెట్రో రైలు, టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఉద్దేశించిన కామన్ పాస్ ధరలను భారీగా తగ్గిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త ధరలు నవంబర్ 8 నుంచి అమలులోకి రానున్నాయి.తాజా నిర్ణయంతో గతంలో రూ. 8,500గా ఉన్న నెలవారీ కామన్ పాస్ ధర ఇప్పుడు రూ. 4,000కి తగ్గింది. ఇందులో రూ. 3,000 మెట్రోకు, రూ. 1,000 టీజీఎస్ఆర్టీసీకి కేటాయించారు. ఈ పాస్‌తో నెలలో 50 రౌండ్ ట్రిప్పులు చేసేందుకు అవకాశం ఉంటుంది. అదేవిధంగా రూ. 400గా ఉన్న రోజువారీ పాస్ ధరను రూ. 275కి తగ్గించారు. ఇందులో రూ. 200 మెట్రోకు, రూ. 75 ఆర్టీసీకి చెల్లించాల్సి ఉంటుంది. ఈ పాస్‌పై రోజుకు నాలుగు సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో...

పుష్కరాల పనుల్లో

ఆలస్యం వద్దు.



అధికారులకు మంత్రి లక్ష్మణ్ ఆదేశాలు

హైదరాబాద్,(నమస్తే హైదరాబాద్): తెలంగాణలో 2027 గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించే ందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు ఇబ్బందులకు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టింది. గోదావరి పుష్కరాల ఏర్పాట్ల పై మంత్రి అడ్డూరి లక్ష్మణ్ (శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు గోదావరి పుష్కరాలు జరుగనున్నట్లు వెల్లడిం చారు. పుష్కరాల పనుల్లో జాప్యానికి తావి వొద్దని.. నిర్దేశిత గడువులోగా అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఈ సందర్భ ంగా అధికారులను మంత్రి ఆదేశించారు. పుష్కరా లకు వచ్చే లక్షలాది భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలన్నారు.లాగే ధర్మపురి, కోటిలింగాల అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష జరిపారు. పనుల నాణ్యతలో రాజీపడొద్దని అధికారులకు

మిగతా 2లో...

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే..

రైతులతో ముఖాముఖి



- తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు బాపట్ల చేరుకున్న సీఎం
- ఏరియల్ సర్వే ద్వారా మరోసారి నష్టాన్ని అంచనా వేసిన చంద్రబాబు
- జిల్లెలమూడి వద్ద డ్రెయిన్ల నష్టంపై సమీక్ష

బాపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్య టన చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన శుక్రవారం బాపట్ల జిల్లాకు చేరుకున్నారు. అమరావతి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరిన ఆయన, మార్గమధ్యంలో ఏరియల్ సర్వే ద్వారా తుపాను కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలను మరోసారి పరిశీలించారు. అనంతరం సూర్యల ంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో ల్యాండ్ అయ్యారు.ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి ముఖ్యమంత్రి రోడ్డు మార్గం లో బాపట్ల మండలం జిల్లెలమూడి వంతెన వద్దకు బయలుదేరారు. అక్కడ తుపాను ధాటికి తీవ్రంగా దెబ్బతిన్న డ్రెయిన్లను పరిశీలించి, వాటి పునరుద్ధరణ పనులపై నీటిపా రుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు.

మిగతా 2లో...

తెలంగాణ పోలీసుల ఆరోగ్యం కోసం

'ఫిట్ కాప్'.



- త్వరలో అందుబాటులోకి హెల్త్ యాప్
- ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా వైద్య సాయం, కౌన్సెలింగ్ ఏర్పాటు
- వ్యాధులు ముదరక ముందే గుర్తించి చికిత్స అందించడమే లక్ష్యం

హైదరాబాద్(నమస్తే హైదరాబాద్): తెలంగాణ పోలీస్ శాఖ తమ సిబ్బంది ఆరోగ్యం, శ్రేయస్సును మెరుగుపరిచేందుకు ఒక కీలకఎ ైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 90 వేల మందికి పైగా పోలీసు సిబ్బంది కోసం 'ఫిట్ కాప్' అనే సమగ్ర ఆరోగ్య నిర్వహణ యాప్‌ను తీసుకురా నున్నట్లు డీజీపీ సీవీ ఆనంద్ శుక్రవారం ప్రకటించారు. విధి నిర్వహణలో తీవ్రమైన ఒత్తిడి, సమయాభావం కారణంగా సిబ్బంది ఆరోగ్యంపై దృష్టి పెట్టలేకపోతు న్నారని, ఈ యాప్ ఆ లోటును భర్తీ చేస్తుందని ఆయన తెలిపారు.హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్, ఇతర సంస్థల సహకారంతో 'టీజీ ఫిట్‌కాప్' పేరుతో ఈ పోలీస్ హెల్త్ మేనేజ్‌మెంట్ ప్రొఫైల్ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నారు. రాబోయే 30 నుంచి 45 రోజుల్లో దీన్ని అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు డీజీపీ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ యాప్ ద్వారా సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్య వివరాలను

మిగతా 2లో...

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు.. ప్రభుత్వం తీసుకుంది 18 టీఎంసీలే:

- కరవుకు కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమన్న హరీశ్‌రావు
- పరిస్థితిని 'రేవంత్ వృష్టి'గా అభివర్ణన
- దేవాదుల నుంచి 18 టీఎంసీలే ఎత్తిపోశారని ఆరోపణ
- కల్వకుర్తి మోటార్లు పూర్తిస్థాయిలో నడపడం లేదు



హైదరాబాద్ :(నమస్తే హైదరాబాద్): రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితులకు ప్రకృతి కారణం కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలే

మిగతా 2లో...

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు..

100 లీటర్ల సీజ్



హైదరాబాద్, (నమస్తే హైదరాబాద్): భాగ్యనగరంలో కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది. కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సదరు కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ మహేశ్వరం జోన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైడ్రోజన్

మిగతా 2లో...

2లో

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

సంపాదకీయం

అన్నదాతను కాటేసిన వరుస తుపాన్లు!

● పంట నష్టాలతో రైతులకు తీరని వేదన..
ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే!



ప్రకృతి వైపరీత్యాలను ఆపడం మనిషి చేతుల్లో లేని పని. అయితే ముందస్తు హెచ్చరికలు, అప్రమత్తత, సమర్థవంతమైన సహాయక చర్యల ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను వరుసగా వణికించిన అర్నబ్, మురను తుపాన్లు ఈ విషయాన్ని మరోసారి నిరూపించాయి. భారీ వర్షాలు, ప్రచండ గాలులు, వరదలతో జనజీవనం అస్తవ్యస్తమైనప్పటికీ ముందస్తు హెచ్చరికల వల్ల ప్రాణనష్టాన్ని కొంతవరకు నియంత్రించగలిగారు. కానీ రైతులకు జరిగిన అపార పంట నష్టాన్ని పూడ్చడం ఇప్పుడు ప్రభుత్వాల ముందున్న అతిపెద్ద సవాలు.అక్టోబర్ 28న ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకిన అర్నబ్ తుపాను తీవ్ర విధ్వంసం సృష్టించింది. ప్రాథమిక అంచనాల ప్రకారం 3.52 లక్షల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, మరో 23,383 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. సుమారు 4.63 లక్షల మంది రైతులు నష్టపోయారు. ఈ తుపాను కారణంగా ఏడుగురు మరణించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలో ప్రాథమికంగా రూ.4,764 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు.అర్నబ్ తుపాను ప్రభావం నుంచి రైతులు కోలుకోకముందే మురను తుపాను మరోసారి విరుచుకుపడింది. నవంబర్ 3న తీరాన్ని దాటిన ఈ తుపాను కారణంగా 50,473 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 69,828 మంది రైతులు నష్టపోయారు. వ్యవసాయ రంగానికి సంబంధించి రూ.324.22 కోట్ల నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా. ఈ తుపాను కారణంగా మరో ఇద్దరు మరణించారు. తెలంగాణలోనూ మురను ప్రభావంతో ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిసి వరి, వత్తి వంటలు దెబ్బతిన్నాయి.ఈ విపత్తుల సమయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినియోగించిన రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) సాంకేతిక పరిజ్ఞానం ప్రత్యేకంగా ప్రస్తావించదగినది. తుపాను తీరాన్ని తాకడానికి ఆరు రోజుల ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశారు. 7.23 కోట్ల మంది మొబైల్ వినియోగదారులకు హెచ్చరికలు పంపించారు. 34,716 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. 2,199 తుపాను ఆశ్రయ కేంద్రాలను సిద్ధం చేశారు. వివిధ శాఖల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, వాట్సాప్ ద్వారా ఫిర్యాదుల స్వీకరణ, తక్షణ పరిష్కారం వంటి చర్యలు విపత్తు నిర్వహణలో సాంకేతికత ప్రాధాన్యతను చాటాయి. ప్రకృతి విపత్తుల సమయంలో సరైన సమాచారం అందించడం ప్రాణాలను కాపాడే ఆయుధంగా మారుతుందని ఈ అనుభవం స్పష్టం చేసింది.తెలంగాణలోని ఖమ్మం జిల్లా నత్తపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్ద చోటుచేసుకున్న ఘటన సహాయక సిబ్బంది సాహసానికి నిదర్శనం. వరద నీటిలో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎస్‌డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖలకు చెందిన పది మంది సిబ్బంది పడవలు బోల్తాపడటంతో గల్లంతయ్యారు. అయితే రాత్రంతా సాగిన గాలింపు చర్యల అనంతరం ఎన్‌డీఆర్ఎఫ్ సిబ్బంది వారందరినీ సురక్షితంగా రక్షించారు. విపత్తుల సమయంలో సహాయక సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయం.అయితే తుపాన్ల వల్ల జరిగిన పంట నష్టాన్ని కేవలం గణాంకాలుగా చూడలేం. నెలల తరబడి కష్టపడి, అప్పులు చేసి, పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంట చేతికందే సమయంలో నీటిపాలైతే రైతు పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థం చేసుకోవాలి. ఒకవైపు పెట్టుబడి నష్టం, మరోవైపు అప్పుల భారం, ఇంకోవైపు కుటుంబ పోషణ బాధ్యతలు రైతులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఆర్థికంగా కుదేలవుతున్న పరిస్థితుల్లో వారికి అండగా నిలవడం ప్రభుత్వాల బాధ్యత.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు ప్రాధాన్యత పెరుగుతోంది. వరదలు, తుపాన్లు, అకాల వర్షాలు, పంట కోత అనంతర నష్టాలకు కూడా ఈ పథకం ద్వారా బీమా రక్షణ కల్పించే నిబంధనలు ఉన్నాయి. అయితే బీమా ప్రయోజనం పొందాలంటే రైతు బీమా పరిధిలో ఉండటం, సంబంధిత పంట, ప్రాంతం నోటిఫికేషన్‌లో ఉండటం వంటి నిబంధనలు వర్తిస్తాయి. బీమా పరిహారం చెల్లింపుల్లో జాప్యం, పంట నష్టం అంచనాలపై వివాదాలు రైతులకు ఇబ్బందిగా మారుతున్నాయి. కాగితాలకే పరిమితమైన బీమా భరోసా క్షేత్రస్థాయిలో రైతుకు సకాలంలో అందినప్పుడే పథకం అసలు లక్ష్యం నెరవేరుతుంది.రెండు తుపాన్ల కారణంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్, భారీ వర్షాలతో పంటలు దెబ్బతిన్న తెలంగాణ రైతాంగాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి. కేంద్ర బృందాల పర్యటనలు, పంట నష్టం అంచనాల ప్రక్రియలను వేగవంతం చేసి తగిన ఆర్థిక సాయం విడుదల చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్షేత్రస్థాయిలో పారదర్శకంగా సర్వే నిర్వహించి, నష్టపోయిన ప్రతి అర్హ రైతును గుర్తించాలి. బీమా పరిధిలో ఉన్నా, లేకపోయినా నష్టాన్ని బట్టి తగిన పరిహారం అందించాలి. పరిహారం అందించడంలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలి.ప్రకృతి విపత్తులను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోవచ్చు. కానీ వాటి ప్రభావాన్ని తగ్గించడం, నష్టపోయిన ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వాల చేతుల్లోనే ఉంది. విపత్తుల వేళ ప్రజల ప్రాణాలను కాపాడేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఎంత అవసరమో, విపత్తు అనంతరం రైతుల జీవితాలను నిలబెట్టేందుకు ఆర్థిక భరోసా కల్పించడం కూడా అంతే అవసరం. రైతు దేశానికి వెన్నెముక. ఆ వెన్నెముక విరిగిపోకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. రైతు కన్నీరు తుడిచినప్పుడే ప్రభుత్వాల సహాయక చర్యలకు నిజమైన సార్థకత చేకూరుతుంది.



(మొదటి పేజీ తరువాయి)

కొడంగల్ అభివృద్ధికి సీఎం

బస చేయనున్నారు. మూడు రోజుల పర్యటన వివరాలు ఇలా ఉన్నాయి.
నవంబర్ 7 (శనివారం):
ఉదయం 11 గంటలకు హకీంపేటలో మెగా రైతు మేళా, ఇండస్ట్రియల్ ఎక్స్‌పోను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు.అనంతరం రైతు మేళాలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శిస్తారు. ఆదర్శ రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలతో ముఖాముఖి నిర్వహిస్తారు.
పారిశ్రామికవేత్తలతో సమావేశమై, పెట్టుబడుల అవకాశాలపై చర్చిస్తారు.
రాత్రికి కొడంగల్‌కు చేరుకుని అక్కడే బస చేస్తారు.
నవంబర్ 8 (ఆదివారం):
హకీంపేటలో స్వయం సహాయక సంఘాల (గౌఎ+) మహిళలతో సమావేశమవుతారు.
ఎకోపామ్ పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు.
హకీంపేటలో నూతనంగా నిర్మించిన పాఠశాల, జూనియర్ కళాశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (గౌఆజ) భవనాలను ప్రారంభిస్తారు.బొంరాస్‌పేట, కొడంగల్, దుద్యాల మండలాల్లో పోలీస్ స్టేషన్లు, ఇతర ప్రభుత్వ భవనాలను ప్రారంభిస్తారు.నాచారం వద్ద రూ.5,060 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న రేడియల్ రోడ్డు-2 పనులకు శంకుస్థాపన చేస్తారు.కొస్గిలో సైన్స్ మ్యూజియం, దౌలతాబాద్‌లో జూనియర్ కళాశాల, బాలంపేటలో పీహెచ్‌సీని ప్రారంభిస్తారు.
రాత్రి కొడంగల్‌లోనే బస చేస్తారు.
నవంబర్ 9 (సోమవారం):
ఈ మూడు రోజుల పర్యటనలో మొత్తం రూ.9,053.48 కోట్ల విలువైన 13 కీలక అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపనలు చేయనున్నారు.పర్యటన ముగింపులో భాగంగా హకీంపేటలో ఏర్పాటు చేసే భారీ రైతు బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు.ఈ పర్యటన ద్వారా కొడంగల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది.

కుర్చీలో ఆర్టీసీ డీఎం, నేలపై కార్మికులు..

ఈ విషయంపై మంత్రి పొన్నం ప్రభాకర్ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. "సిద్దిపేట డిపోలో జరిగిన ఘటన నా దృష్టికి వచ్చింది. ఈ అంశంపై తక్షణమే ఆర్టీసీ ఎండీతో మాట్లాడి, సమగ్ర విచారణ జరిపించాలని ఆదేశించాను. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు ఉంటాయి" అని తెలిపారు.ప్రజా పాలన ప్రభుత్వంలో కార్మికుల సంక్షేమానికి, వారి ఆత్మగౌరవానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పునరుద్ఘాటించారు. "ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకం. సంస్థ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్మికులను గౌరవంగా చూడాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉంది. వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ఎవరు వ్యవహరించినా సహించే ప్రసక్తే లేదు" అని మంత్రి స్పష్టం చేశారు.కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా, అగౌరవంగా ప్రవర్తించే అధికారులపై భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని పొన్నం ప్రభాకర్ గట్టిగా హెచ్చరించారు. అధికారులు తమ పరిధిలో కార్మికులతో గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా మెలగాలని ఆయన హితవు పలికారు.

'ఇది కేవలం ఓట్ల చోరీ కాదు

పథకాలు ఇవ్వాలా వద్దా అనేది నిర్ణయించబోతున్నారని రాహుల్ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటు అనేది పౌరుల హక్కు అని, పేదవాడి పెన్షన్‌ను ఓటర్ కార్డుకు బానిసగా మార్చలేరని ఆయన తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఈ హక్కుల చోరీని తాము ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబోమని తేల్చిచెప్పారు. గల్లీకో సంస్థ ఐదు నిమిషాల్లోనే ఆధార్ కార్డులు తయారు చేసి ఇస్తోందని, అందుకే ఆధార్ బదులు బయోమెట్రిక్, ఓటర్ ఐడీ ఆధారంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని కేంద్రమంత్రి లలన్‌సింగ్ మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ పంచుకున్నారు."ఎస్ఐఆర్ ముసుగులో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగిస్తున్నారు. దీన్ని ఆపకపోతే, ఇంకా ఎంతమంది పేర్లను తొలగిస్తారో తెలియదు. బీజేపీని గద్దె దించాలని నిర్ణయించుకున్న వారి పేర్లను ప్రత్యేకంగా ఎంపిక చేసి తొలగిస్తారు. పేరు తొలగిస్తే ఓటు పోయినట్టే, ఓటు పోతే హక్కులు పోయినట్టే. ఫలితంగా ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకునే వ్యవస్థ పోయి, ప్రభుత్వమే తనకు నచ్చిన ప్రజలను ఎన్నుకునే పరిస్థితి వస్తుంది. ఈ రోజు పంచాయతీ రాజ్ పథకాలతో మొదలుపెట్టి, రేపు రేషన్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఇళ్లు, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్లకు కూడా దీన్ని వర్తింపజేస్తారా? పేదవాడి పెన్షన్ ఓటర్ కార్డుకు బానిస కాకూడదు. ఇదంతా ఎన్నికల్లో గెలవడానికి చేసే రాజకీయాలు కాదు, ఎన్నికలను దొంగిలించడానికి ఏర్పాటు చేసిన శాశ్వత వ్యవస్థ. ఈ కుట్ర చాలా లోతుగా పాతుకుపోయింది. అసలు ఓటర్ల జాబితాలు నిష్పక్షపాత ఎన్నికల సంఘం చేతిలో ఉండాలి, కానీ ఇప్పుడు అవి 'మోదీ ప్రభుత్వ ఉద్యోగి అయిన జ్ఞానేశ్? కుమార్' చేతిలో ఉన్నాయి. ఓట్ల దొంగతనంలో బీజేపీతో కుమ్మక్కైన అతడిని 'సాక్ష్యాలతో సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం."కాలుష్య నివారణకు సంస్కరణలు అవసరంఇదిలా ఉండగా, దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో కాలుష్యం కోరలు చాస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని నివారించడానికి, దాదాపు ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన జాతీయ స్వచ్ఛా వాయు కార్యక్రమానికి తక్షణ సంస్కరణలు అవసరమని పేర్కొన్నారు. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ విశ్లేషణ ప్రకారం, కొన్ని ప్రాంతాల్లో ప్రజారోగ్య సంక్షోభం మరింత తీవ్రంగా ఉందని మాజీ పర్యావరణ మంత్రి అన్నారు.పెరుగుతున్న ధరలతో సామాన్య ప్రజల అవస్థలుమరోవైపు, దేశంలోని సాధారణ ప్రజలు ద్రవ్యోల్బణం (ధరల పెరుగుదల), అప్పుల ఊబిలో కూరుకుపోయారని కాంగ్రెస్ ఆరోపించింది. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో బీజేపీని ఓడించి, పెరుగుతున్న ధరలపై తమ నిరసనను తెలియజేసే బాధ్యత ఇప్పుడు ఆయా రాష్ట్రాల ఓటర్లపైనే ఉందని పేర్కొంది. మోదీ ప్రభుత్వ హయాంలో సామాన్యుల జీవితాలు ద్రవ్యోల్బణం, అప్పుల్లో చిక్కుకుపోయాయని కాంగ్రెస్? ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆరోపించారు. కూరగాయలు, పండ్లు, పప్పులు, వంట నూనె, పాలు, పిండి వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారంతో పేద, మధ్యతరగతి ప్రజల నడుము విరిగిపోతోందని అన్నారు.



మెట్రో-ఆర్టీసీ ఉమ్మడి ప్రయాణ

ఆదేశాల మేరకు ఈ ధరలను సవరించినట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నిత్య ప్రయాణికులపై ఆర్థిక భారాన్ని తగ్గించడంతో పాటు ప్రజలు ఎక్కువగా ప్రజా రవాణాను వినియోగించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు.కాగా, మెట్రో, ఆర్టీసీ ప్రయాణాల కోసం ఒకే కార్డును వినియోగించే ఈ కామన్ పాస్‌ను అక్టోబర్ ప్రారంభంలో ప్రవేశపెట్టారు. అయితే, అప్పట్లో నిర్ణయించిన ధరలు చాలా ఎక్కువగా ఉన్నాయని ప్రయాణికుల నుంచి విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ధరలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

తెలంగాణ పోలీసుల

మధుమేహం, రక్తపోటు, బాడీ మాస్ ఇండెక్స్ (దీవీ×), జీవనశైలి అలవాట్లు, ధూమపానం, మద్యపానం వంటి కీలక సమాచారాన్ని సేకరిస్తారు.సిబ్బంది తమ మొబైల్ ఫోన్ నంబర్‌తో ఈ సిస్టమ్‌లోకి లాగిన్ కావచ్చు. వారు అందించిన సమాచారం ఆధారంగా వారిని తక్కువ, మధ్యస్థ, అధిక రిస్క్ గ్రూపులుగా వర్గీకరిస్తారు. ఈ రిస్క్ అసెస్‌మెంట్ ద్వారా ఎవరికి తక్షణ వైద్య సహాయం అవసరమో గుర్తిస్తారు. హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సల్మాన్ మాట్లాడుతూ, రిస్క్ స్థాయిని బట్టి ప్రత్యేక కాల్ సెంటర్ ద్వారా సిబ్బందిని సంప్రదిస్తామని తెలిపారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు, ఆసుపత్రిలో చికిత్స, ఆరోగ్య సలహాలు, కౌన్సెలింగ్ అందిస్తామని వివరించారు.

60 టీఎంసీలు ఎత్తిపోయొచ్చు..

కారణమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. "ఇది అతివృష్టి కాదు.. అనావృష్టి కాదు.. రేవంత్ వృష్టి" అంటూ సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నదుల్లో పుష్కలంగా నీళ్లున్నా.. పంపులు నడిపి పొలాలకు నీటిని అందించలేని దుస్థితి నెలకొందని మండిపడ్డారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా ఎండగడతామని హెచ్చరించారు.
దేవాదుల ప్రాజెక్టు ద్వారా 60 టీఎంసీల నీటిని ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. ప్రభుత్వం కేవలం 18 టీఎంసీలకే పరిమితమైందని హరీశ్‌రావు ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నీటిని దిగువకు వదిలేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు వాటిని ఒడిసిపట్టుకుంటున్నారని వ్యాఖ్యానించారు. శ్రీశైలంలో తగినంత నీరు ఉన్నా కల్వకుర్తి ఎత్తిపోతల పథకం వద్ద పూర్తిస్థాయిలో మోటార్లు నడపడం లేదని విమర్శించారు.

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు..

కాకుండా ఇలా తయారు చేసిన కల్తీ పాలను హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది.కల్తీ పాల తయారీ, సరఫరా చేస్తున్న ఆండే శ్రీశైలంను(43) ఎస్ఓటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు శ్రీశైలం.. పోచారం గ్రామంలో నివాసం ఉంటూ పాల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో100 లీటర్ల కల్తీ పాలతో పాటు1 లీటర్ హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడి ప్యాకెట్లు 35(ఒక్కోటి కిలో) అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్తీ పాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారి పట్ల కఠిన చర్యలు తప్పని పోలీసులు హెచ్చరించారు.

బాలరాజు యాదవ్ అరెస్ట్..

పెట్టడం రాజకీయ కక్ష సాధింపేనని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది.ఈ అరెస్టుపై కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "రాజకీయ విమర్శలకు సమాధానం రాజకీయంగానే చెప్పాలి తప్ప పోలీసు కేసులతో కాదు. అరెస్టు పేరుతో బాలరాజు యాదవ్‌ను సిటీ అంతా తిప్పుతూ ఆయన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడం దుర్మార్గం. అక్రమ కేసులతో బీఆర్ఎస్ గొంతుకలను అణచివేయలేరు" అని కేటీఆర్ పేర్కొన్నారు.బాలరాజు యాదవ్‌పై పెట్టిన కేసును తక్షణమే ఉపసంహరించుకుని, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కును కాలరాయలేరని హితవు పలికారు. ఈ అరెస్టును బీఆర్ఎస్ నేత హరీశ్ రావు కూడా ఖండించారు.

పుష్కరాల పనుల్లో ...

పనులను వేగవంతం చేయాలన్నారు. ఘాట్లు, రహదారులు, పార్కింగ్, తాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించాలని అధికారులకు మంత్రి సూచించారు. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. గోదావరి పుష్కరాల కోసం రాష్ట్రవ్యాప్తంగా రూ.1,000 కోట్ల కేటాయించినట్లు తెలిపారు. ధర్మపురి అభివృద్ధికి సుమారు రూ.226 కోట్లతో పనుల ప్రణాళిక రూపొందించామని చెప్పారు.

బాపట్ల జిల్లాలో సీఎం చంద్రబాబు ఏరియల్ సర్వే..

అనంతరం ముఖ్యమంత్రి పత్తిపాడు నియోజకవర్గంలోని రేటూరు గ్రామానికి వెళతారు. ఆ గ్రామంలో తుపాను కారణంగా నీట మునిగిన వరి పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. పంట నష్టపోయిన రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వారికి భరోసా ఇవ్వనున్నారు. క్షేత్రస్థాయిలో నష్టాన్ని అంచనా వేసి, సహాయక చర్యలను వేగవంతం చేయడంపై ఈ పర్యటనలో సీఎం దృష్టి సారించారు.

ఒక్క ఎకరం అమ్మినట్టు నిరూపించినా

నిరూపిస్తే, వారి ఇంట్లో ఊడిగం చేయడానికి సిద్ధమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము పోరాడి సాధించిన మియాపూర్ భూములపై కోర్టు ఆర్డర్ కాపీ రాకముందే ప్రభుత్వం వేలానికి సిద్ధమైందని మాధవరం ఆరోపించారు. హౌసింగ్ బోర్డుకు చెందిన భూములను కూడా ఇష్టానుసారంగా అమ్ముతున్నారని, ఇవన్నీ పేదలకు చెందినవని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శిస్తూ, ఆయనకు హైదరాబాద్ నగరంపై కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు."చెరువుల అభివృద్ధికి రూ.50 కోట్లు ఖర్చు పెడుతూ, మరోవైపు వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను అమ్మడం ఎంతవరకు సమంజసం?" అని మాధవరం ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

తెలంగాణకు నీటి గండం!

తెలంగాణ రాష్ట్రం మరోసారి తీవ్ర నీటి సంక్షోభం దిశగా పయనిస్తోంది. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆశించిన స్థాయిలో వర్షాలు కురిపించకపోవడం, ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గిపోవడం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా పడిపోతుండగా, మరోవైపు చెరువులు, కుంటలు, బావులు, బోర్లు అడుగంటుతున్నాయి. ఫలితంగా వ్యవసాయ రంగంతో పాటు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తీవ్రమయ్యే ప్రమాదం కనిపిస్తోంది.ఈ ఏడాది జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రాష్ట్రంలో సాధారణంగా నమోదుకావాల్సిన 740.6 మిల్లీమీటర్ల వర్షపాతానికి బదులుగా 615.5 మిల్లీమీటర్లు మాత్రమే నమోదైంది. అంటే 17 శాతం లోటు వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 18 జిల్లాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్నాయి.



అనేక ప్రాంతాల్లో వర్షాలు సకాలంలో కురవకపోవడంతో పంటల సాగు విస్తీర్ణం తగ్గింది. సాగు చేసిన పంటలకు సైతం అవసరమైన నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.ప్రధాన జలాశయాలైన నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, సింగూరు, నిజాంసాగర్, శ్రీరామ్‌సాగర్‌లలో నీటి నిల్వలు తగ్గిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మొత్తం 585 టీఎంసీల సామర్థ్యం కలిగిన ప్రధాన, మధ్యతరహా ప్రాజెక్టుల్లో ప్రస్తుతం 179.63 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నట్లు అంచనాలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోలిస్తే నీటి లభ్యత గణనీయంగా తగ్గడంతో రాబోయే వేసవిలో తాగునీటి సరఫరా ఎలా ఉంటుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు పట్టణాలు, గ్రామాల్లో తాగునీటి అవసరాలు తీర్చడం ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారనుంది.భూగర్భ జలాల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. రాష్ట్రంలో సగటు భూగర్భ జలమట్టం 8.28 మీటర్ల లోతుకు పడిపోయింది. గత ఏడాది అక్టోబర్‌తో పోలిస్తే 3.86 మీటర్ల మేర తగ్గింది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మహబూబాబాద్ జిల్లాల్లో నీటిమట్టాలు గణనీయంగా

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు మరో రూ.7 కోట్ల నిధులు మంజూరు

➡ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కృషితో అభివృద్ధి పనులకు ఊతం రామంతాపూర్, చిల్కానగర్, ఉప్పల్ కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యం



ఉప్పల్, నవంబర్ 6 (నమస్తే హైదరాబాద్): ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధుల ప్రవాహం కొనసాగుతోంది. ఉప్పల్ సర్కిల్ పరిధిలోని రామంతాపూర్, చిల్కానగర్, ఉప్పల్ డివిజన్లలో వివిధ కాలనీల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం మరో రూ.7 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి, ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి చేసిన కృషి ఫలితంగా నిధుల మంజూరు కొనసాగుతోందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

నియోజకవర్గంలోని అన్ని కాలనీలు, బస్తీలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా రహదారులు, మురుగునీటి కాలువలు, సామాజిక భవనాలు తదితర అభివృద్ధి పనులకు నిధులు సమకూరుస్తున్నారు. తాజాగా మంజూరైన నిధులతో ఉప్పల్ సర్కిల్ పరిధిలో చేపట్టనున్న పనుల వివరాలు ఇలా ఉన్నాయి.

ఉప్పల్ డివిజన్‌లో చేపట్టనున్న పనులు, మంజూరైన అభివృద్ధి పనుల

విషయాలను వారు వెల్లడించారు.రూ.37 లక్షలతో 28వ వార్డు పరిధిలోని శ్రీశ్రీనగర్ ప్రధాన రహదారిపై మధ్య విభజన నిర్మాణం,రూ.18 లక్షలతో రామంతాపూర్ శ్రీరామణపురం కాలనీలో రెండు ప్రాంతాల్లో సిమెంటు రహదారుల నిర్మాణం,రూ.12 లక్షలతో ఉప్పల్ హిల్స్‌లో ఇంటి నంబరు 2-3-215/2/25 నుంచి విద్యుత్ మార్పిడి యంత్రం వరకు సిమెంటు రహదారి నిర్మాణం,రూ.28 లక్షలతో మల్లికార్జున నగర్ కాలనీలో రెండవ, ఐదవ వీధుల్లో సిమెంటు రహదారుల నిర్మాణం,రూ.58 లక్షలతో శ్రీ సాయి కాలనీలో నాలుగు, ఐదు, ఆరవ వీధుల్లో సిమెంటు రహదారుల నిర్మాణం,రూ.48 లక్షలతో లక్ష్మారెడ్డి కాలనీలో శ్రీ చైతన్య పాఠశాల నుంచి అభయ ఆసుపత్రి వరకు, నాలుగవ వీధిలో దెబ్బతిన్న సిమెంటు రహదారుల పునర్నిర్మాణం,రూ.13 లక్షలతో అమృత కాలనీలో ఇంటి నంబరు 15-91/2 నుంచి 15-98/1 వరకు సిమెంటు రహదారి నిర్మాణం,రూ.10.30 లక్షలతో గాంధీనగర్‌లోని నవోదయ యువజన సంఘం భవనంలో విద్యుత్ పనులు, నేలపై పలకల ఏర్పాటు, బోరుబావి తవ్వకం,రూ.26 లక్షలతో ఉప్పల్ ముదిరాజ్ సంఘం సామాజిక భవనంలో నేలపై పలకల ఏర్పాటు, లిఫ్ట్ సదుపాయం కల్పన,రూ.45 లక్షలతో ఉప్పల్ పాత పురపాలక కార్యాలయ భవన నిర్మాణం,రూ.17 లక్షలతో ఉప్పల్ సీనియర్ సిటిజన్ భవనానికి అదనపు విస్తరణ, మిగిలిన నిర్మాణ పనుల పూర్తి కోసం నిధులు మంజూరైనట్లు వివరించారు.

చిల్కానగర్, రామంతాపూర్ ప్రాంతాల్లో చేపట్టనున్న పనుల

వివరాలను వారు తెలిపారు.రూ.70 లక్షలతో చిల్కానగర్ 23వ వార్డు పరిధిలోని ఆనంద్‌నగర్ తొమ్మిది, పదకొండవ వీధులతో పాటు ప్రధాన రహదారిపై సిమెంటు రహదారుల నిర్మాణం, రూ.50 లక్షలతో లక్ష్మీనారాయణ కాలనీలో బజరంగబలి కిరాణా దుకాణం నుంచి ఆర్.కె. పాఠశాల వరకు, అలాగే ఇంటి నంబరు 2-24-105/22/4 నుంచి బైపాస్ రహదారి వరకు దెబ్బతిన్న సిమెంటు రహదారుల పునర్ని ర్మాణం,రూ.65 లక్షలతో రామంతాపూర్ 26వ వార్డు పరిధిలోని గాంధీనగర్‌లో సామాజిక భవన నిర్మాణం,రూ.1.98 లక్షలతో రామంతాపూర్ 26వ వార్డు పరిధిలోని శాంతినగర్‌లో మనస్వి వైద్యశాల నుంచి ఆరవ వీధి వరకు పెట్టె ఆకారపు మురుగునీటి కాలువ నిర్మాణం.మంజూరైన నిధులతో ఆయా ప్రాంతాల్లో అభివృద్ధి పనులను త్వరలోనే ప్రారంభించనున్నట్లు మందుముల పరమేశ్వర్‌రెడ్డి, మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి వెల్లడించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు కాలనీల్లో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో విద్యుత్ సమస్యకు తక్షణ పరిష్కారం

➡ కాలనీ వాసుల విజ్ఞప్తిపై స్పందించి విద్యుత్ స్తంభం, కేబుల్ వైర్ ఏర్పాటు చేయించిన యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్



వెంకట్ రెడ్డి నగర్, నవంబర్ 6 (నమస్తే హైదరాబాద్): వెంకట్ రెడ్డి నగర్ కాలనీలో నెలకొన్న విద్యుత్ సమస్యను ఉప్పల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్ పటేల్ తక్షణమే పరిష్కరించారు. కాలనీలో విద్యుత్ స్తంభం, కేబుల్ వైర్ లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కాలనీ వాసులు అరుణ్ పటేల్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వెంటనే స్పందించిన అరుణ్ పటేల్ సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి, కాలనీకి అవస రమైన విద్యుత్ స్తంభం ఏర్పాటు చేయించడంతో పాటు కేబుల్ వైర్ సౌకర్యాన్ని కల్పించారు. దీంతో కాలనీ వాసుల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది.

దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ అరుణ్ పటేల్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ వర్కింగ్ లైన్ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్, కాలనీ పెద్దలు బాణాల నారాయణ, శ్రీను, రమేష్, నాగేష్, భాను, సాయి, శివ, పాషా, శ్రీనివాస్‌తో పాటు పలువురు మహిళలు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారమే బాధ్యతగా, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఈ సందర్భంగా అరుణ్ పటేల్ పేర్కొన్నారు.

ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా నియమితులైన కర్నాటి వజ్రమ్మ వెంకటేశంకు ఘన సత్కారం

➡ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన నాచారం మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నాచారం, నవంబర్ 6 (నమస్తే హైదరాబాద్): ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ సొసైటీ, న్యూఢిల్లీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా నియమితులైన శ్రీమతి కర్నాటి వజ్రమ్మ వెంకటేశంకు ఘన సత్కారం లభించింది. ఈ సందర్భంగా నాచారం డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కర్నాటి వజ్రమ్మ వెంకటేశంను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం అభినందనీయమని పేర్కొంటూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా చేనేత కార్మికుల సంక్షేమం, అభ్యున్నతికి కృషి చేస్తూ సమాజానికి మరింత సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చిటిపోలు పద్మ లక్ష్మీనారాయణ, చిటిపోలు ఇందిరా సత్యనారాయణ, చిటిపోలు రమేష్, చిటిపోలు అనిత సురేష్, జెల్ల పద్మ నరసింహ తదితరులు పాల్గొని కర్నాటి వజ్రమ్మ

23 వేల అడుగుల ఎత్తైన హిమాలయ శిఖరాన్ని అధిరోహించిన రామంతాపూర్ వాసి జయసింహగౌడ్

➡ పర్వతారోహకుడి సాహసానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అభినందనలు.. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించేందుకు సహకారం అందిస్తామని హామీ



రామంతాపూర్, నవంబర్ 6 (నమస్తే హైదరాబాద్): రామంతాపూర్‌కు చెందిన ప్రముఖ మారథాన్ రన్నర్, పర్వతారోహకుడు కలాలి జయసింహగౌడ్ అరుదైన ఘనత సాధించారు. ఇటీవల నేపాల్‌లోని సుమారు 23 వేల అడుగుల ఎత్తైన హిమాలయ పర్వత శిఖరాన్ని విజయవంతంగా అధిరోహించి తన సాహసాన్ని చాటుకున్నారు. గతంలోనూ ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతంతో పాటు అర్జెంటీనా, నేపాల్, లడఖ్ ప్రాంతాల్లోని పలు ఎత్తైన పర్వత శిఖరాలను అధిరోహించి తన ప్రతిభను నిరూపించుకున్నారు.ఈ నేపథ్యంలో గురువారం జయసింహగౌడ్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనను ఘనంగా సత్కరించి, హిమాలయ పర్వతారోహణలో సాధించిన విజయానికి అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. జయసింహగౌడ్ దేశవిదేశాల్లోని అత్యంత ఎత్తైన పర్వత శిఖరాలను ధైర్యసాహసాలతో అధిరోహించడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. కఠినమైన పరిస్థితులను అధిగమిస్తూ పర్వతారోహణలో విజయాలు సాధించడం యువతకు స్ఫూర్తిదాయకమన్నారు. భవిష్యత్తులో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించాలనే జయసింహగౌడ్ లక్ష్యానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, క్రాంతి, ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పద్ధతిని అనుసరిస్తూ ముందుకు సాగుతున్న నేటి యువరైతు



కట్టంగూరు (నమస్తే హైదరాబాద్): కట్టంగూరు మండలం నల్లగొండ జిల్లా తెలంగాణ రాష్ట్రం కలిమెర గ్రామానికి చెందిన తండు సైదులు తన సొంత వ్యవసాయ భూమిలో జీవామృతం, ఘనజీవామృతం, దశపర్ణి కషాయం, పంచ్రు మట్టి ద్రావణం, లాంటివి ఉపయోగిస్తూ ప్రకృతి పద్ధతిలో వ్యవసాయం చేస్తూ ఆరోగ్యమైన ఆహార ధాన్యాన్ని అందిస్తున్నారు.తను గత 4 సంవ త్సరాలనుండి ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఇంకా కొంతమంది రైతులను ఇదే బాటలో తీసుకెళ్లాలని తనవంతు ప్రయత్నంగా చేస్తు న్నారు. తన భూమిలో సాగు చేస్తున్న దేశవాళీ వరికి సంబంధించిన మైసూర్ మల్లిగా ప్రస్తుతం సాగు చేస్తున్నారు ఉ ఓం అమన్ 1188 ను పండిస్తున్నారు. ఈ పద్ధతిని రైతులు అందరూ అనుసరిస్తూ మంచి పంట దిగుబడి తీయవచ్చు
అని తెలిపారు.

మియాపూర్ నడిగడ్డ తండా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండా, సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీల అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో శుక్రవారం వివేకానంద నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నడిగడ్డ తండాలో అసంపూర్తిగా ఉన్న రోడ్ల నిర్మాణం, యుజిడి పైప్‌లైన్ పనులకు, మియాపూర్ మెట్రో పిల్లర్ నంబర్ 600 నుంచి మెట్రో స్టేషన్ వరకు నిలిచిపోయిన సర్వీస్ రోడ్డు నిర్మాణానికి సిఆర్పిఎఫ్ స్థలంలో అనుమతులు మంజూరు చేయాలని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావును ఎమ్మెల్యే గాంధీ కోరారు.సర్వీస్ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. నడిగడ్డ తండాలో దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపి, అసంపూర్తి అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే గాంధీ విజ్ఞప్తులపై ఇన్‌స్పెక్టర్ సానుకూలంగా స్పందించారు.ఈ సమావేశంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, జవీజ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

మియాపూర్ డివిజన్ లోవరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం : మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలో వర్షాకాలంలో వరద నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో మయూరి నగర్‌లోని దివి రెసిడెన్సీ నుంచి శ్రీ దివ్యశ్రీ శక్తి వరకు, నడిగడ్డ తాండ నుంచి ఎస్ఎంఆర్ హైల్యాండ్ అపార్ట్‌మెంట్స్ వరకు నిర్మించనున్న రెండు ఆర్ సిసి బాక్స్ డ్రైన్ల ప్రాంతాలను మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ సీఎంసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో కాలనీలు, అపార్ట్‌మెంట్లలో నీరు నిలిచిపోకుండా శాస్త్రీయ పద్ధతిలో, తగిన సామర్థ్యంతో డ్రైన్ల నిర్మాణం చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా నిరంతర పర్యవేక్షణ చేయాలని, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియా పూర్ డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ప్రజా సమ స్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నామని శ్రీకాంత్ తెలి పారు.ఈ కార్యక్రమంలో సీఎంసీ అధికారులు ఏఈఈ ప్రశాం త్, సిఆర్పిఎఫ్ అధికారి నాగేశ్వర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తే సహించేది లేదు

➡ సిద్దిపేట డీఎం వ్యవహార శైలిపై సమగ్ర విచారణకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు

➡ కార్మికులను గౌరవంగా చూడాలి.. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరిక..



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్): ఆర్టీసీ కార్మికుల పట్ల అధికారులు గౌరవప్రదంగా వ్యవహరించాలని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తిస్తే సహించేది లేదని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ కార్మికుల తో వ్యవహరించిన తీరుపై మంత్రి ఆరా తీశారు. డిపో మేనేజర్ కుర్చీలో కూర్చొని ఉండగా, కార్మికులు కింద కూర్చొని మాట్లాడుతున్నట్లుగా ప్రచారంలోకి వచ్చిన ఘటనపై తీవ్రంగా స్పందించారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమని, వారి శ్రమతోనే సంస్థ ప్రజలకు సేవలు అందిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజాపాలనలో కార్మికుల సంక్షేమం, ఆత్మగౌరవానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ ఘటనపై ఆర్టీసీ ఎండీతో మాట్లాడిన మంత్రి పూర్తి స్థాయి విచారణ చేపట్టాలని ఆదేశించారు. విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్మికులను కించపరిచేలా వ్యవహరించ కుండా అధికారులు బాధ్యతా యుతంగా విధులు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

రామంతాపూర్ మినీ ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా శ్రీ ధన్వంతరి జయంతి వేడుకలు



➡ ధన్వంతరి భగవానుడికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీజేపీ నాయకులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

రామంతాపూర్, నవంబర్ 6 (నమస్తే హైదరాబాద్): శ్రీ ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని రామంతాపూర్ ప్రధాన రహదారిలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ధన్వంతరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి శ్రీ ధన్వంతరి భగవానుని విగ్రహానికి బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ భారతీయ సనాతన ధర్మ సంప్రదాయంలో భగవాన్ శ్రీ ధన్వంతరి ఆయుర్వేదానికి ఆద్యుడిగా, వైద్యశాస్త్ర పితామహుడిగా పూజలందు కుంటున్నారని తెలిపారు. సకల మానవాళికి సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ధన్వంతరి భగవానుడిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రామంతాపూర్ నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు బాలయ్య నాయి, సంఘ ప్రతినిధులు, స్థానిక యువకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు
తదితరులు పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

చిల్కానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై ముమ్మర ప్రచారం





చిలుకా నగర్ నవంబర్ 6 (నమస్తే హైదరాబాద్):చిల్కానగర్ డివిజన్లోని పలు పాఠశాలల్లో డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ములకలపల్లి రాజేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం పై ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం పలువురు పట్టబద్ధులను కలిసి ఓటు నమోదు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా రాజేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పట్టబద్రుడు చాలా కీలకమని పేర్కొన్నారు. మరికొన్ని రోజుల్లో జరగనున్న హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్ నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదై తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో డిజైన్ పరిధిలోని పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

శ్రీ గట్టు మల్లికార్జున స్వామి ఆలయానికి రూ.3.35 లక్షల ఆదాయం



- 90 రోజుల హుండీ లెక్కింపు పూర్తి.. హుండీ ద్వారా రూ.67,226, ఆర్జిత సేవల ద్వారా రూ.2,68,098 సమకూరిన ఆదాయం

వేలేరు, నవంబర్ 6, నమస్తే హైదరాబాద్:హనుమకొండ జిల్లా వేలేరు మండల పరిధిలోని మల్లికుదుర్ల గ్రామంలో కొలువుదీరిన శ్రీ గట్టు మల్లికార్జున స్వామి ఆలయానికి భక్తుల కానుకల రూపంలో భారీ ఆదాయం సమకూరింది. ఆలయంలో 90 రోజుల పాటు భక్తులు సమర్పించిన హుండీ కానుకలతో పాటు ఆర్జిత సేవల ద్వారా వచ్చిన ఆదాయాన్ని గురువారం లెక్కించగా మొత్తం రూ.3,35,324 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. 2026 ఆగస్టు 8వ తేదీ నుంచి నవంబర్ 5వ తేదీ వరకు 90 రోజుల పాటు ఆలయానికి భక్తుల నుంచి సమకూరిన ఆదాయాన్ని లెక్కించారు. ఈ లెక్కింపులో హుండీ ద్వారా రూ.67,226 ఆదాయం రాగా, వివిధ ఆర్జిత సేవలు, ఇతర సేవల ద్వారా రూ.2,68,098 ఆదాయం సమకూరింది. దీంతో ఆలయానికి మొత్తం రూ.3,35,324 ఆదాయం వచ్చినట్లు లెక్కల్లో వెల్లడైంది. శ్రీ గట్టు మల్లికార్జున స్వామివారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. భక్తులు స్వామివారిపై చూపుతున్న అపారమైన భక్తి, విశ్వాసానికి ఈ ఆదాయం నిదర్శనంగా నిలుస్తోంది. భక్తుల నుంచి సమకూరుతున్న కానుకలు ఆలయ నిర్వహణతో పాటు అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతగానో దోహదపడనున్నాయి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈఓ నాగేశ్వర రావుతో పాటు మల్లికుదుర్ల గ్రామ సర్పంచ్ జ క్కుల మౌనిక-సంపత్ యాదవ్ మరియు ఒగ్గు కళాకారులు ఆలయం సిబ్బంది పాల్గొన్నారు.

మల్లికుదుర్ల పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన గ్రామ సర్పంచ్ జక్కుల మౌనిక-సంపత్ యాదవ్



వేలేరు, నవంబర్ 6, నమస్తే హైదరాబాద్: హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని మల్లకుదుర్ల గ్రామంలో ఈ సందర్భంగా పశు వైద్యశాలలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు గ్రామంలోని పశుపోషకులకు అందుతున్న వైద్య సేవలు, పశువులకు అందించే చికిత్సలు, మందుల లభ్యత తదితర అంశాలపై వైద్యులతో చర్చించారు.పశువులకు అనారోగ్యం కలిగిన ప్పుడు రైతులు, పశుపోషకులు ఇబ్బందులు పడకుండా అవసరమైన మందులు పశు వైద్యశాలలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు.గ్రామంలోని పశు సంపద పరిరక్షణకు, పశుపోషకుల సంక్షేమానికి వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సర్పంచ్ సూచించారు.

నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం : మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఓల్డ్ ఎంఐజీ ప్రధాన రహదారి సమీపంలో రైల్వే ట్రాక్ పక్కన గత కొన్నేళ్లుగా పూరి గుడిసెలు వేసుకుని నివసిస్తున్న నిరుపేద కుటుంబాలపై రైల్వే అధికారుల చర్యలతో ఉద్రిక్తత నెలకొంది. ఇళ్లలో పనిచేస్తూ, కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద కుటుంబాల గుడిసెలను దక్షిణ మధ్య రైల్వే అధికారులు, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్పీఎఫ్) పోలీసులు జేసీబీలతో తొలగించేందుకు ప్రయ త్నించారు .విషయం తెలుసుకున్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వెంటనే మాజీ కౌన్సిలర్ మోహ న్‌గౌడ్‌తో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. రైల్వే అధికాంలతో, ఆర్పీఎఫ్ పోలీసులతో చర్చలు జరిపి గుడిసెల తొల గింపు



చర్యలను నిలిపివేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలను ఉన్నపళంగా రోడ్డున పడేయడం సమంజసం కాదన్నారు. వారికి ప్రత్యా మ్నాయ వసతి కల్పించకుండా గుడిసెలు తొలగించవద్దని రైల్వే అధికారులకు స్పష్టం చేసినట్లు తెలిపారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికపూడి గాంధీ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.పేద కుటుంబాలకు న్యాయం జరిగే వరకు ఎమ్మెల్యే అరికపూడి గాంధీ నాయకత్వంలో పోరాడతామని, వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని రాగం నాగేందర్ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి, శేరిలింగంపల్లి డివిజన్ ప్రధాన కార్యదర్శి రవీందర్‌గౌడ్, శ్రీకాంత్ దేవులపల్లి, మహేందర్ సింగ్, పార్టీ కార్యకర్తలు, బాధిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

ఏన్సాసాన్‌పల్లి ఎస్సీ వసతి గృహంలో విద్యార్థులతో మాట్లాడిన దరిపెల్లి చంద్రం

- విద్యార్థుల చదువుకు ప్రత్యేక గ్రంథాలయం
- మెరుగైన వసతుల కల్పనకు హామీ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్): విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపెల్లి చంద్రం అన్నారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా ఏన్సాసాన్‌పల్లిలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. హాస్టల్‌లోని విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యసనకు మరింత తోడ్పాటు



అందించేందుకు వసతి గృహంలో ప్రత్యేక గ్రంథాలయం ఏర్పాటు చేయడంతో పాటు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ వసతి గృహాల అభివృద్ధికి ప్రాధాన్యత నిస్తూ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ప్రిన్సిపాల్ మార్తా, వైస్ ప్రిన్సిపాల్ మమత, శ్వేత, రాధిక, రోజా, విద్యార్థినులు శ్రీవిద్య, బిందుప్రియ, యశస్విని, ప్రియాంకతో పాటు డీసీసీ ఉపాధ్యక్షుడు మంద పాండు, 13వ వార్డు ఇన్‌చార్జి నిజాముద్దీన్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సామెల్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు బయ్యారం యాదగిరి, సిద్దిపేట పట్టణ మండల అధ్యక్షుడు కొమ్ము యాదగిరి, వంగపల్లి అశోక్, బాబు, నవీన్, శ్రీకాంత్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు రైస్ మిల్లర్లు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి

- ఒప్పందం, బ్యాంకు హామీ సమర్పించని మిల్లులకు ధాన్యం కేటాయింపు ఉండదు
- గడువులోగా మిల్లింగ్ పూర్తి చేసి బియ్యం అందించాలి
- అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్): ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు రైస్ మిల్లర్లు అవసరమైన అన్ని ఏర్పాట్లతో ముందుగానే సిద్ధంగా ఉండాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్ సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం దిగుమతి, మిల్లింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నిబం



ధనల ప్రకారం ధాన్యం స్వీకరణ, మిల్లింగ్, ప్రభుత్వానికి బియ్యం అప్పగించే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి మిల్లరు జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్‌తో తప్పనిసరిగా ఒప్పందం చేసుకోవడంతో పాటు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలక్ట్రానిక్ బ్యాంకు హామీ సమర్పించాలని తెలిపారు. ఒప్పందం చేసుకోని, చెల్లుబాటయ్యే బ్యాంకు హామీ ఇవ్వని మిల్లులకు ధాన్యం కేటాయించబోమని స్పష్టం చేశారు. మిల్లుల్లో ధాన్యం దిగుమతికి అవసరమైన కూలీలు, నిల్వ స్థలం, యంత్రాలు, ఇతర సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల నుంచి కేటాయించిన ధాన్యాన్ని ఎలాంటి జాప్యం లేకుండా దిగుమతి చేసుకొని, మిల్లింగ్ పూర్తి చేసి నిర్ణీత సమయంలోగా ప్రభుత్వానికి బియ్యం అందించాలని సూచించారు. ధాన్యం స్వీకరణ, మిల్లింగ్, బియ్యం అప్పగింతకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ విధానంలో నమోదు చేయాలని తెలిపారు. ప్రభుత్వ ధాన్యం, ప్రైవేటు ధాన్యాన్ని వేర్వేరుగా నిల్వ చేయాలని, తనిఖీల సమయంలో అవసరమైన పత్రాలతో పాటు ఏ1, ఏ2, బి రిజిస్టర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ధాన్యం కొరత సృష్టించడం, అక్రమంగా తరలించడం, బియ్యం అప్పగించడంలో జాప్యం చేయడం లేదా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లుల వరకు ధాన్యం రవాణా, దిగుమతి, మిల్లింగ్ ప్రక్రియను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి సిహెచ్ బ్రహ్మారావు, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ ఎం గోపీకృష్ణ, సహాయ పౌర సరఫరాల అధికారి ఎం సాయి రవి, రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు కొమురవెల్లి చంద్రశేఖర్, జిల్లాలోని రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

రూ.10 లక్షల విలువైన 56 సెల్ఫోన్లు బాధితులకు అప్పగింత

- నెల రోజుల్లోనే చరవాణుల గుర్తింపు
- ఈ ఏడాది ఇప్పటివరకు 726 ఫోన్ల రికవరీ
- సీఈఐఆర్ పోర్టల్‌తో పోగొట్టుకున్న ఫోన్లను గుర్తిస్తున్న సిద్దిపేట పోలీసులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్): పోగొట్టుకున్న సెల్ఫోన్లపై ఆశలు వదులుకోవాల్సిన అవసరం లేదని సిద్దిపేట పోలీసులు భరోసా కల్పిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఇందులో భాగంగా గత నెల రోజుల వ్యవధిలో సుమారు రూ.10 లక్షల విలువైన 56 సెల్ఫోన్లను గుర్తించి శుక్రవారం బాధితులకు తిరిగి అందజేశారు. పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఈ సెల్ఫోన్ల గుర్తింపు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ (సీఈఐఆర్) పోర్టల్‌ను వినియోగించి పోగొట్టుకున్న సెల్ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ స్వయంగా బాధితులకు 56 సెల్ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ సాధన రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ సెల్ఫోన్ పోగొట్టుకున్న వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా వాటిని తిరిగి పొందే అవకాశం ఉందని తెలిపారు. బాధితులు సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు ఆన్‌లైన్‌లోనూ వివరాలు నమోదు



చేసుకోవచ్చని సూచించారు. పోగొట్టుకున్న సెల్ఫోన్ల గుర్తింపు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిరంతరం చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. లి ఈ ఏడాది ఇప్పటివరకు 726 చరవాణులు రికవరీ జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది ఇప్పటివరకు మొత్తం 726 సెల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించినట్లు సీపీ తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ వినియోగంపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఎవరికైనా ఎక్కడైనా సెల్ఫోన్ దొరికితే దానిని తమ వద్ద ఉంచుకోకుండా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని లేదా యజమానికి తిరిగి అందజేయాలని సూచించారు. తమ ఫోన్లు తిరిగి పొందిన బాధితులు ఆనందం వ్యక్తం చేస్తూ పోలీస్ కమిషనర్‌తో పాటు పోలీసు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

సీఈఐఆర్ బృందానికి సీపీ అభినందనలు

సెల్ఫోన్ల గుర్తింపులో ప్రతిభ కనబరిచిన సీఈఐఆర్ బృందాన్ని సీపీ ప్రత్యేకంగా అభినందించారు. ఇన్స్పెక్టర్ మొగిలి, ఆర్ఎస్ఐ నిరంజన్, కానిస్టేబుళ్లు రమేష్, రాజిరెడ్డి, హరికృష్ణ, స్వామి, శ్రీకాంత్‌తో పాటు సీఈఐఆర్ సిబ్బంది కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) కుశాల్కర్, అదనపు డీసీపీ (ఏఆర్) సుభాష్ చంద్రబోస్, ఐటీ విభాగం ఇన్స్పెక్టర్ మొగిలి తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మల్లికుదుర్ల గ్రామంలో బోర్ రీచార్జ్ పనులకు శంకుస్థాపన

వేలేరు, నవంబర్ 6, నమస్తే హైదరాబాద్:హనుమకొండ జిల్లా వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలో (వి బి జి రామ్ జి)పథకం కింద చేపట్టనున్న బోర్ రీచార్జ్ పనులకు ఈరోజు గ్రామ సర్పంచ్ జక్కుల మౌనిక-సంపత్ యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ భూగర్భ జలాల పరిరక్షణ, నీటి వనరుల అభివృద్ధి, భవిష్యత్తులో నీటి కొరతను నివారించడం లక్ష్యంగా బోర్ రీచార్జ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలమట్టం పెంపొందించేందుకు ఇటువంటి పనులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.
గ్రామ అభివృద్ధితో పాటు నీటి వనరుల సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి మరియు ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD
తెలుగు దిన పత్రిక
RNI No: APTEL/2012/45237

హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలను రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా తీర్చిదిద్దుతాం

➡ త్వరలో ఎంటెక్ కోర్సు ప్రారంభానికి కృషి.. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తాం..

➡ మంత్రి పొన్నం ప్రభాకర్

➡ అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ల్యాప్‌టాప్ అందజేత



హుస్నాబాద్ ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్): శాతవాహన ఇంజనీరింగ్ కళాశాలను రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మక విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కళాశాలలో త్వరలో ఎంటెక్ కోర్సును ప్రవేశపెట్టడంతో పాటు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన కోర్సులను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. హుస్నాబాద్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్‌లో శాతవాహన ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 'అరెవయ్-26' నూతన విద్యార్థుల పరిచయ వేడుక (ఫ్రెషర్స్ డే) కార్యక్రమానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో మంత్రి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వం, స్థానిక నాయకత్వం సంపూర్ణ అండగా ఉంటాయని తెలిపారు. నాలుగేళ్ల చదువు పూర్తయ్యే లోగా విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణ అందించి, కళాశాలలోనే ఉద్యోగ ఎంపికలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎలక్ట్రికల్, జీవ సాంకేతిక శాస్త్రం, జీవ రసాయన శాస్త్రం, జీవ వైద్య శాస్త్రం వంటి నూతన కోర్సుల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. కళాశాలకు శాశ్వత అధ్యాపక పోస్టులు మంజూరయ్యాయని, త్వరలోనే నియామకాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాశ్వత భవన నిర్మాణం, వసతి గృహాలు, క్రీడా ప్రాంగణం పనులను వేగవంతం చేస్తామని, విద్యార్థుల రవాణా సౌకర్యం కోసం రెండు కళాశాల బస్సులను అందుబాటులోకి తీసుకువచ్చే ందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కళాశాలలో ప్రత్యేక వ్యాయామశాల, క్రీడా సామగ్రి ఏర్పాటు చేయాలని సూచించారు. యోగా శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ర్యాంకులు సాధించడం ద్వారా హుస్నాబాద్ ఇంజనీరింగ్ కళాశాలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు. వరంగల్ ప్రాంతీయ ఇంజనీరింగ్ కళాశాల (ప్రస్తుత జాతీయ సాంకేతిక సంస్థ)కు ఉన్న ఖ్యాతి, గుర్తింపు భవిష్యత్తులో హుస్నాబాద్ కళాశాలకు కూడా రావాలన్నదే తన ఆకాంక్ష అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులతో మమేకమై సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూనే చదువుపై దృష్టి సారించి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి మంత్రి పొన్నం ప్రభాకర్ ల్యాప్‌టాప్ అందజేసి అభినందించారు. శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఉమేష్ కుమార్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటైనప్పటి నుంచి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం సహకరిస్తోందని తెలిపారు. ఈ విషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చూపుతున్న ప్రత్యేక చొరవ అభినందనీయమన్నారు. త్వరలో శాశ్వత అధ్యాపక నియామకాలు చేపట్టి కళాశాలను ఉత్తమ విద్యాసంస్థగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ తిరుపతిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, సింగిల్ విండో చైర్మన్ శివయ్య, ఆర్డీవో రామ్మూర్తి, విశ్వవిద్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన బబ్బూరి
రాణి-అశోక్ దంపతులు



జనగామ జిల్లా దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) : దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామ జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారి చౌరస్తా ప్రాంగణంలో సూతనంగా ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన మీ సేవా కేంద్రం నిర్వాహకులు బబ్బూరి రాణి-అశోక్ దంపతులు.ఈ సందర్భంగా ఈ మీ సేవా కేంద్రం ద్వారా పరిసర గ్రామాల ప్రజలకు ప్రభుత్వ వివిధ సేవలను, ధ్రువీకరణ పత్రాలను,ఆన్‌లైన్ దరఖాస్తులను, తదితర సేవలు స్థానికంగానే అందుబాటులోకి రానున్నాయని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.ఈ కార్యక్రమంలో సీతారాంపురం గ్రామ సర్పంచ్ బస్వ ఏలంద్ర వెంకన్న ,దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తి గౌడ్,కడవేండి సర్పంచ్ బాషీపాక రాములు, కామారెడ్డిగూడెం సర్పంచ్ చింత రవి,గొల్లపల్లి సర్పంచ్ తీగల పరశురాములు,మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రైతులకు బోనస్ ఎప్పుడిస్తారు

➡ కాంగ్రెస్ పాలనలో అరిగోస పడుతున్నారు

➡ సర్పంచ్ మైదం జోగేశ్వర్



జనగాం జిల్లా దేవరుప్పుల(నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం చిన్నమడూరు గ్రామా నికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ మైదం జోగేశ్వర్ సందర్భంగా మాట్లాడుతూ. రైతుల నుంచి కొన్న వడ్లకు క్వింటాకు రూ.500 ఇస్తామన్న బోనస్ ఏమైందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే బోనస్ ఇస్తామని. రెండు రోజుల్లోనే బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి మాట ఇచ్చారని రైతులు గుర్తు చేస్తున్నారు. కానీ అవన్నీ మాయ మాట లేనని. వడ్లు విక్రయించక నెలల తరబడి ఎదురుచూస్తున్న బోనస్ డబ్బులు మాత్రం వేయడం లేదని మండిపడుతున్నారు. రోజు బ్యాంకు కు వెళ్లి బ్యాలెన్స్ చూసుకుంటు న్నామని . బోనస్ డబ్బులు రూపాయి కూడా పడలేదని బ్యాంకు అధికారులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మద్ద ధరకు పెట్టుబడి ఖర్చులు పోయిన కింటకు 500 రూపాయలు బోనస్ ఇస్తే రెక్కలు కష్టమేనా మిగులుతుందని ఆశించామని అంటున్నారు. అందుకోసమే కాయకష్టం చేసి సన్న వడ్లు పండించామని, కష్టమైనా తీసుకెళ్లి కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించామని చెబుతున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కనికరం లేదని. బోనస్ పేరు చెప్పి ఓట్లు వేయించుకుందని, కానీ.. ఇచ్చిన మాట ప్రకారం 500 రూపాయలు బోనస్ జమ చేయట్లేదని, నెలల తరబడి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుందని అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వెంటనే బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం.

రైతుల విషయంలో రాజకీయం చేయొద్దు

➡ రైతులను తప్పుదోవ పట్టిస్తే సహించేది లేదు

➡ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

➡ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్



చిన్నకోడూరు, / సయ్యద్ జహీర్ / నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్): రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎలాంటి జాప్యం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ సూచించారు. ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం చిన్నకోడూరు మండల పరిధిలోని కిష్టాపూర్, అల్లీపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మీసం మహేందర్ యాదవ్ మాట్లాడుతూ రైతుల విషయంలో రాజకీయాలు చేయడం సరికాదని, ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయాలు చేయాలని ప్రతిపక్ష పార్టీల నాయకులకు సూచించారు. రైతులను తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధి పొందాలని చూడొద్దన్నారు. ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని, దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. గతంతో పోలిస్తే ఈసారి క్వింటాలుకు రూ.20 అదనంగా ప్రభుత్వం చెల్లిస్తోందని, ధాన్యం కట్టేందుకు అవసరమైన సుతిలను సైతం ఉచితంగా అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సలీం, ఎంపీడీవో జనార్దన్, ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, సీసీలు కొమురయ్య, వైకుంఠం, శ్రీనివాస్, గ్రామాల సీఏలు, సర్పంచులు కాసం రాజిరెడ్డి, కుంబాల మణెమ్మ, ఉప సర్పంచులు కోలన్ పాక శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, ఏఎంసీ డైరెక్టర్లు సలీం, భూపతిరెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, విజయ్, మైపాల్, రాగుల అశోక్, ఉడుత జయంత్, నాయకులు గొట్టిపర్తి చందు, మందల తిరుపతిరెడ్డి, హరిబాబు, పంతం శ్రీనివాస్, రాజిరెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బరువు తగ్గించే జీఎల్‌పీ-1 మందులను వాడితే కండరాల నష్టం జరుగుతుందా..?



బరువు తగ్గేందుకు ఉపయోగించే జీఎల్‌పీ 1ఔషధాలు ఊబకాయం చికిత్సలో కీలక మార్పులు తీసుకొచ్చాయి. సెమాగ్లుటైడ్, టిర్జెపటైడ్ వంటి మందులు ఆకలిని తగ్గించి, కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కలిగించడం ద్వారా బరువు తగ్గేందుకు సహాయపడుతున్నాయి. అయితే బరువు తగ్గడం మాత్రమే ఆరోగ్యకరమైన శరీరానికి కొలమానం కాదు. కొవ్వుతోపాటు కండరాల పరిమాణం కూడా తగ్గే అవకాశం ఉంటుంది. దీనివల్ల కొందరిలో కండరాల ఆకృతి, బలం తగ్గినట్లు కనిపిస్తుంది. అందుకే ఈ మందులు వాడుతున్నప్పుడు శరీరంలోని కొవ్వును తగ్గించడంతోపాటు కండరాలను కాపాడుకోవడంపై కూడా దృష్టి పెట్టాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇందుకు సరైన ఆహారం, తగినంత ప్రొటీన్, క్రమబద్ధమైన వ్యాయామం, విశ్రాంతి అవసరం. అయితే ప్రతి ఒక్కరిలో శరీర మార్పులు ఒకేలా ఉండవు. ప్రారంభంలో ఉన్న కండరాల పరిమాణం, ఆహారపు అలవాట్లు, వ్యాయామం, బరువు తగ్గే వేగం, వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులపై ఫలితాలు ఆధారపడి ఉంటాయి.

కండరాలను కాపాడుకోవడంలో ప్రొటీన్ కీలక పాత్ర పోషిస్తుంది. శరీరంలో కండరాల మరమ్మత్తు, నిర్వహణకు ఇది అవసరం. అయితే ఈ మందుల వల్ల ఆకలి తగ్గడంతో కొందరు తగినంత ఆహారం తీసుకోలేకపోతారు. సాధారణంగా బరువు తగ్గే దశలో ఉన్న కొందరు పెద్దలకు రోజుకు ప్రతి కిలో శరీర బరువుకు 1.2 నుంచి 1.6 గ్రాముల ప్రొటీన్ అవసరమవుతుందని పోషకాహార నిపుణులు సూచిస్తుంటారు. అయితే ఇది అందరికీ వర్తించే నియమం కాదు. ముఖ్యంగా మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకోవాలి. గుడ్లు, చేపలు, చికెన్, పాలు, పెరుగు, పనీర్, పప్పులు, శనగలు, సోయా వంటి వాటి ద్వారా ప్రొటీన్ పొందవచ్చు. ఆహారంతో సరిపడా అందకపోతే వైద్యుల సూచనతో ప్రొటీన్ సప్లిమెంట్లు తీసుకోవాలి. ఆకలి తక్కువగా ఉన్నవారు చిన్న పరిమాణంలో పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. అదే సమయంలో వారానికి రెండు లేదా మూడు రోజులు చేయాలి.

సిద్దిపేట జిల్లాలో 418 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

➡ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్): జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన 418 కొనుగోలు కేంద్రాలన్నీ ప్రారంభ మయ్యాయని, రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు అన్ని కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, నీడ, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, ధాన్యం శుభ్రం చేసే యంత్రాలు, తేమ శాతం కొలిచే పరికరాలు, గన్నీ సంచులు తదితర సౌకర్యాలు కల్పించినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ముందు బాగా ఆరబెట్టి, తాలు, మట్టి, చెత్త లేకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్దేశిత తేమ శాతం కలిగిన ధాన్యాన్ని మాత్రమే కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నాణ్యతను పరిశీలించిన అనంతరం తూకం వేసి కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు సంబంధిత బియ్యం మిల్లులకు, కేటాయించిన గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

లి ధాన్యం తీసుకొచ్చిన రైతులకు ప్రాధాన్యత క్రమం తప్పనిసరి కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చిన రైతులు తమ ప్రాధాన్యత క్రమాన్ని తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కేంద్రాల అధికారులు రైతులకు వరుస సంఖ్యలు కేటాయించి, ఆ వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు, తూకం, రవాణా ప్రక్రియలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. జిల్లాలోని రైతులందరూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 418 కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్
విజ్ఞప్తి చేశారు.

పండక్కి అంతా క్లీన్ చేశారు బానే ఉంది, మెట్లని క్లీన్ చేశారా లేదా, చేసేటప్పుడు కొన్ని పాటించకపోతే మెట్లు పాడవుతాయి, అవేంటంటే

ఈ మధ్యకాలంలో చాలా మంది ఇళ్ళల్లో మెట్లు ఉంటున్నాయి. అవి ఇంట్లో అయినా, ఇంటి బయటైనా మెట్లు ఉంటున్నాయి. మనం ఇల్లు క్లీన్ చేస్తాం. దీనికోసం ఊడుస్తాం. తుడుస్తాం. కానీ, మెట్లని అంతగా పట్టించుకోం. ఓసారి ఊడ్చేసి నీరు పోసేస్తాం. దీంతో పని అయిపోయిందిలే అనుకుంటాం. కానీ, అలా చేస్తే మిగతా ప్రదేశంలో క్లీన్ అయినట్లుగా మెట్లు క్లీన్ కావు. పైగా నీరంతా అలానే ఉండిపోయి అడుగు వేస్తే జారిపడడం, దెబ్బలు తాకడం, ఇతర ప్రమాదాలకి దారి తీస్తుంది. అసలు మెట్లని సరిగా ఎలా క్లీన్ చేయాలి.మెట్లు క్లీన్ చేయడం కాస్తా కష్టంగానే ఉంటుంది. అలా అని చేయకుండా ఉంటే దుమ్ముపట్టి పాతవాటిలా మారిపోతాయి. అలా కాకుండా, వీటిని కూడా చక్కగా క్లీన్ చేయాలంటే కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. సాధారణంగా నేలని, ఫ్లోర్‌ని క్లీన్ చేసినట్లుగా చేస్తే పని అవ్వదు. అందుకోసం మరి మెట్లని ఎలా క్లీన్ చేయాలి. ఏయే చిట్కాలు పాటించాలి. అలానే ఎన్నిరోజులకి ఓ సారి మెట్లని క్లీన్ చేయాలి. ఏ మెట్లని ఎలా క్లీన్ చేయాలనే విషయాలు తెలుసుకున్నాకే చేయాలి. ఎందుకంటే కొంతమంది మార్బుల్ వాడతారు. మరికొంతమంది చెక్కతో తయారుచేయించుకుంటారు. ఇలా ఒక్కొక్కరు ఒక్కో రకంతో మెట్లు చేయించుకుంటారు. వాటిని బట్టి మన క్లీనింగ్ ప్రాసెస్ మారుతుంటుంది. మరి అదెలానో తెలుసుకోండి.ప్రియుడి మోజులో భర్తను హతమార్చిన భార్య.. శవాన్ని ఎడ్లబండిపై తీసుకెళ్లి పడేసి ఇద్దరూ పరారీ!ప్రాణాలు కాపాడమంటూ డాక్టర్‌కు ఫోన్ చేసి.. రూ. 3.5 లక్షలు దోచుకున్న నటులు, రేప్ కేసు పెడతామని బ్లాక్‌మెయిల్!రాప్తాడు ఘటన.. స్నేహం కోసం ప్రాణాలకు తెగించిన లక్ష్మి.. బాలికకు ఆనంద్ మహీంద్రా అండ క్లీన్ చేయాలంటే చెత్తని తొలగించండి. అంటే కొన్నిసార్లు మనం మెట్లపై కొన్ని వస్తువుల్ని పెడుతుంటాం. వాటిని తీసేయండి. ఆ తర్వాత ఓ సారి ఊడ్చండి. అది కూడా మూలమూలల్లో ఊడ్వండి. ఇది ముఖ్యమైన పని. ఊడ్చామంటే ఊడ్చామన్నట్లుగా చేస్తే సరిపోదు. ప్రతీ మూలని క్లీన్ చేసేందుకు ముందుగా ఊడవాలి.ఇక మెట్లని ఉడ్వడం అయిపోయాక మనం పట్టుకునే రైలింగ్స్, బ్యాలస్టర్స్, గోడల అంచల్ని కూడా దులపండి. అన్ని దులిపేశాక మైల్డ్ క్లీనర్‌తో తుడవండి. దీంతో క్లీనింగ్ పని ఓ కొలిక్కి వస్తుంది. ఇక్కడ మీరు శానిటైజ్ కూడా చేయొచ్చు. ఎందుకంటే, మనం చేతులతో ప్రతీసారి పడుతుంటాం. కాబట్టి, ఎలాంటి, క్రిములు,



బ్యాక్టీరియా ఉండకుంటాయి.

ఇక చెక్క మెట్లని దులపండి. అంచులపై ఉన్న దుమ్ముని తుడిచి మూలలు, బేస్ బోర్డ్స్ నుండి దుమ్ముని తొలగించండి. మైక్రోఫైబర్ గుడ్డతో దులపండి. ఆ తర్వాత గుడ్డని నీటిలో ముంచి మొత్తం నీటిని పిండి కొద్దిగా మైల్డ్ డిష్ సోప్ లేదా బ్యాలెన్స్‌డ్ జూన ఉన్న ఫ్లోర్ క్లీనర్‌ని గోరువెచ్చని నీటిలో వేసి కొద్దికొద్దిగా స్ప్రే చేస్తూ తుడవండి. అయితే, ఎక్కువగా నీటిని వాడితే అది చెక్కని పాడయ్యేలా చేస్తుంది. అందుకే, కొద్దిగా వేసి తుడవండి.

అలానే తుడిచిన తర్వాత వెంటనే ఆరేలా చూసుకోండి. దీనికోసం పొడిగుడ్డ వాడండి. ఇది కేవలం చెక్క మెట్లకే కాదు, అన్నీ మెట్లకి వర్తిస్తుంది. అయితే, చెక్క మెట్లు మాత్రం మరింత జాగ్రత్తగా పొడిగా ఉండేలా చూసుకోండి. లేదంటే చెక్క నానిపోయి మెట్లు పాడైపోతాయి. కాబట్టి, ఒకటికి రెండు సార్లు కచ్చితంగా పొడిగా ఉండేలా చూసుకోండి. అలానే, కొంతమంది కార్పెట్‌ని వాడతారు. అలాంటప్పుడు ముందుగా వాక్యూమ్ చేయండి. వ్యాక్యూమ్ క్లీనర్ లేకపోతే ప్లాస్టిక్ బ్రష్, కొబ్బరి ఈనెల చీపురుతో ఊడ్చాలి. దీంతో అందులో చిక్కుకున్న దుమ్ము, వెంట్రుకల్ని ఈజీగా బయటికి తీయొచ్చు. మీకు వీలైతే డీప్ క్లీన్ చేయాలనుకుంటే దానిని తీసి ఏవైనా గ్రిల్స్‌కి వేలాడదీసి ఓ గట్టి కర్రతో కొట్టొచ్చు. దీంతో పేరుకుపోయిన దుమ్ము మొత్తం బయటికొస్తుంది. ఆ తర్వాత మరకలు పడితే స్పాట్ క్లీనర్ వేసి ఓ క్లాత్‌తో అద్దండి. మరకలు ఉన్న చోట బేకింగ్ సోడా చల్లండి.

నమస్తే హైదరాబాద్
మీ గళం.. మా కలం...!
NAMASTHE HYDERABAD తెలుగు దిన పత్రిక RNI No: APTEL/2012/45237

ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి

➡ విద్య, తాగునీరు, ఉపాధి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

➡ జనవరి మొదటి వారంలోగా విద్యా పథకాల నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలి

➡ జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశం





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, / సయ్యద్ జహీర్ / నవంబర్ 06 (నమస్తే హైదరాబాద్): ప్రభుత్వ లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేలా జిల్లాల పనితీరును మెరుగుపరచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. విద్య, ఉపాధి హామీ పనులు, చేయూత పింఛన్ల పరిశీలన, తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన దృశ్య మాధ్యమ సమావేశంలో వివిధ ప్రభుత్వ పథకాల అమలు, నిధుల ఖర్చు, లక్ష్యాల సాధనపై సమీక్షించారు. సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ పాల్గొన్నారు.

విద్యా పథకాల నిధులు పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలి

సమగ్ర విద్యా పథకం, పీఎం శ్రీ పథకాల కింద కేటాయించిన నిధులను జనవరి మొదటి వారంలోగా పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని ప్రధాన కార్యదర్శి సూచించారు. పీఎం శ్రీ పథకం కింద రూ.538 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 794 పాఠశాలల్లో అవసరమైన వసతులు కల్పించడంతో పాటు విద్యార్థుల చదువులో పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమగ్ర విద్యా పథకం కింద 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.1,763 కోట్లు కేటాయించగా, ఇప్పటివరకు రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని పేర్కొన్నారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించాలని, అవసరమైన మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అధికారులు తరచూ పాఠశాలలను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని, మధ్యాహ్న భోజనం, ఉదయం అల్పాహారం నాణ్యతతో అందేలా చూడాలని ఆదేశించారు. విద్యార్థుల హాజరు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠశాల సామగ్రి అందించాలని సూచించారు.

తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత

వేసవి కాలం ముగిసే వరకు ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చూడాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. సింగూరు ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఇప్పటికే రూ.20 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో ప్రైవేటు బోర్లను వినియోగించుకోవడం, అవసరమైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడం, కొత్త బోర్లు తవ్వించడం వంటి పనులను నవంబర్ 15లోగా పూర్తి చేయాలని సూచించారు.

ప్రతి జిల్లాలో తాగునీటి కమిటీలను ఏర్పాటు చేసి వారానికి ఒకసారి నీటి సరఫరాపై సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. చేతిపంపులు, బోర్లు, బహిరంగ బావులకు అవసరమైన మరమ్మతులను నవంబర్ 15లోగా పూర్తి చేయాలన్నారు. నవంబర్ 15 నుంచి డిసెంబర్ 31 వరకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టి తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని తెలిపారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు అక్రమ నీటి కనెక్షన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఉపాధి పనుల్లో నాణ్యత పాటించాలి

గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మందికి పని కల్పిస్తున్నట్లు సంజయ్ జాజు తెలిపారు. గత సంవత్సరాల్లో నవంబర్ నెలలో సగటున 25 వేల మందికి మాత్రమే పనులు కల్పించగా, ప్రస్తుతం గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులు నాణ్యతతో ఉండాలని, వచ్చే ఏడాది మార్చి నెలాఖరులోగా 12 కోట్ల పనిదినాల లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేసేలా సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. దీపావళి సందర్భంగా ప్రభుత్వం చేపట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా పూర్తయిన ఇళ్లకు గుర్తింపు చిహ్నాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

రెండో విడతలో ఇప్పటివరకు 43 వేల ఇళ్లకు మాత్రమే అనుమతులు ఇచ్చారని, ఇంకా 2.5 లక్షల ఇళ్ల మంజూరు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని తెలిపారు. మొదటి విడతలో మరో లక్ష ఇళ్ల మంజూరు కూడా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ ఇళ్ల కమిటీలతో సమన్వయం చేసుకుంటూ అర్హులైన వారికి త్వరగా ఇళ్లు మంజూరు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుకను ఉచితంగా అందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఇసుక సరఫరా అనువర్తనాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. అలాగే లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230కే అందించాలని, ఒక్కో బస్తాపై రూ.100 వరకు ప్రయోజనం కలుగుతుందని వివరించారు. ఇసుక, సిమెంట్‌పై ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి రమేష్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆర్య, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజినీర్, ఎక్సైజ్ శాఖ అధికారి సంతోష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ధనరాజ్, వ్యవసాయ అధికారి స్వరూపరాణి, ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా పంచాయతీ అధికారి రవీందర్, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ ఉద్యమకారుడు లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం చేయాలి

➡ తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమళ్ళ రవికుమార్ డిమాండ్






జనగాం జిల్లా (నమస్తే హైదరాబాద్) బచ్చన్నపేట మండలం: కొన్నే గ్రామంలో ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసింది. కుటుంబానికి ధైర్యం కల్పించింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ గౌడ్ భార్య స్వప్న, తండ్రి రామస్వామి గౌడ్ ద్వారా లక్ష్మణ్ గౌడ్ మరణానికి దారితీసిన పరిస్థితులను అడిగి తెలుసుకోవడం జరిగింది. లక్ష్మణ్ గౌడ్ కు ఒక కూతురు 6వ తరగతి, కొడుకు 2వ తరగతి చదువుతున్నారు. ఉద్యమ సమయంలో పార్టీ కోసం, ఉద్యమం కోసం చేసిన ఖర్చుతో అప్పుల ఊబిలోకి నెట్టివేయబడ్డాడు. ఆ తరువాత ఎంత ప్రయత్నించినా ఆ అప్పు తీర్చలేక మానసిక వేదన అనుభవిస్తున్న క్రమంలో, తనకు ఉన్న భూమి పట్టా పాస్ బుక్ లు కొట్టివేయడంతో మనసు విరిగి, ఒక్క ఉద్యమకారుడికే రక్షణ లేదు, గౌరవం లేదు అని భావించి, అర్ధాంతరంగా సూసైడ్ నోట్ రాసి తనువు చాలించాడని కుటుంబ సభ్యులు దుఃఖంతో తెలిపారు.అనంతరం జనగామ జిల్లా కేంద్రంలోని విజయ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ గుడిమళ్ళ రవికుమార్ పత్రికా, మీడియా సమావేశంలో మాట్లాడుతూ.కొన్నే గ్రామం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ ఫామ్ హౌస్ కు కేవలం 22 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉన్నా, కనీసం ఉద్యమకారుడికి నివాళులు అర్పించడానికి రాకపోవడం, వారి పక్షాన కనీసం బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కానీ, హరీష్ రావును కానీ పంపించకపోవడం ఉద్యమకారుల పట్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న నిబద్ధతను తెలియజేస్తుందని అన్నారు.తెలంగాణ రావడానికి, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి కష్టపడిన గుండెలు ఆగిపోతే, కనీస మానవ బాధ్యతను విస్మరించి అవమానించడం బీఆర్ఎస్ పార్టీ నిజస్వరూపాన్ని తెలియజేస్తుందని అన్నారు.ఉద్యమకారుల చెమట, రక్తంతో నిర్మితమైన బీఆర్ఎస్ పార్టీ తక్షణం వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి కోటి రూపాయల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం ఎవరూ అడగకుండానే 250 గజాల ఇంటి స్థలం మరియు రూ. 25,000/- పెన్షన్ ఇస్తామని ప్రకటించి 2.5 సంవత్సరాలు కావస్తున్నా నేటికీ కార్యరూపం దాల్చకపోవడం వల్ల ఉద్యమకారులలో నైరాశ్యం పెరిగి ఆత్మహత్యలు లేదా అనారోగ్య చావులకు దారితీస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి విజ్ఞప్తి1.లక్ష్మణ్ గౌడ్ కుటుంబాన్ని ఉద్యమకారుల వారసత్వ కుటుంబంగా గుర్తించాలి.2.వారికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు రూ. 25,000/- పెన్షన్ ఇవ్వాలి.3.బి. ఫార్మసీ చదువుకున్న భార్య స్వప్నకు ప్రభుత్వ ఉద్యోగం అందించాలి.ఈ డిమాండ్ల సాధన లక్ష్యంగా 13, 14, 15 తేదీల్లో హన్మకొండ జిల్లా కేంద్రంగా ఓదార్పు యాత్ర కొనసాగుతుందని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో.తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక జనగామ జిల్లా అధ్యక్షులు బొల్లపెల్లి శ్రీనివాస్, పాలకుర్తి మండల ప్రెసిడెంట్ ఎం.డి. నాసర్, దేవరుప్పుల మండల అధ్యక్షుడు రెడ్డిరాజుల రమేష్, జిల్లా నాయకులు జేరిపోతుల సాయిలు, కూతటి నర్సింహులు, కొత్త జలేంధర్ రెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లిశెట్టి అశోక్, ములుగు జిల్లా అధ్యక్షులు రెండ్ల సంతోష్, వెంకటేశ్వర్లు, నాయకులు ఓడపెల్లి శ్యాం కృష్ణ, అనుముల రమేష్, దాసరి జనార్దన్, సుంచు వెంకన్న, టి.ఎన్. స్వామి, రామ్ బ్రహ్మచారి, రాజమౌళి, దేవేందర్ రెడ్డి, పోగుల కిరణ్, ఎర్రం మనోహర్, ఖదీర్, మాధవీ లత, స్వర్ణ లత, పద్మ, కేదాల ప్రసాద్, జీనుకల లక్ష్మణ్, మనోహర్, బంక కుమార స్వామి, మేకల కృష్ణ, మేకల రవీందర్, జగదీశ్ తదితర దాదాపు 50 మంది ఉద్యమకారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా

డాక్టర్ నలమాస కృష్ణ గౌడ్



హైదరాబాద్ (నమస్తే హైదరాబాద్): రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్, నల్గొండ ఖమ్మం జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఒక కొత్త చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో డాక్టర్ నలమాస కృష్ణ గౌడ్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు మరియు వివిధ సంఘాల నాయకులు ఉస్మానియా, కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు , విద్యార్థి సంఘాల నాయకులు , ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపా అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాల స్వాతంత్ర ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ నల్ల మాస కృష్ణ గౌడ్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ నాకు నల్ల మాస కృష్ణను చూడగానే ఒకటి గుర్తు వస్తుంది అది ఏమిటంటే ఆనాడు దాదాపుగా ఈ భూమి మీదకి ఒక వేగుచుక్క వచ్చింది 1650 సంవత్సరంలోనే ప్రపంచం మీదికి వచ్చింది ఆయనే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 1675లోనే వాళ్ళ అమ్మతో అమ్మ నేను ఈ బతుకు బతకలేనమ్మ రాజుని రాజ్యాన్ని ఏలుతానమ్మ అని అంటాడు ఆ వాక్యం ఏదైతే ఉందో నల్ల మాస కృష్ణం చూస్తే గుర్తొస్తుంది ఎందుకంటే ప్రైమరీ స్కూల్ చదివిన తర్వాత కూడా తాళ్లెక్కి ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ చేసి అత్యంత ప్రతిష్టాత్మకమైన ఇఫ్లు యూనివర్సిటీలో ఎంబీఏ ఇంగ్లీష్ ఎంఫిల్ కంప్లీట్ చేసి ఇది ఒకటే కాదు సమాజంలో ఉన్న అన్యాయాన్ని ఎదిరించడానికి నా దగ్గర ఒక ఆయుధం ఉండాలనే ఉద్దేశంతో ఎల్ఎల్ బి చేసి ఎల్ఎల్ఎం చేసి అడ్వకేట్ గా హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తూ ఈ బతుకు ఇంతటితో కాదు నేను కచ్చితంగా సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపాలనే ఉద్దేశంతోనే ముందుకు నడుస్తున్న వ్యక్తిగా రాబోయే కాలంలో చాలామంది బ్రతుకులు మార్చాల్సిన అవసరం ఉంది కాబట్టి యువతని సన్మార్గంలో నడిపించాలంటే జీవన నాణ్యతలని పెంపొందించాలని జీవనభృతిని అందించాలనే వ్యక్తిగా నలమాస కృష్ణ గారు కనిపిస్తున్నారు. ఈ సందర్భంలో నాకు వివేకానందుడు చెప్పిన ఒక సూక్తి గుర్తొస్తుంది అది ఏమిటంటే కెరటం నా ఆదర్శం అంటాడు అంటే ఆ అలా లేచి పడినందుకు కాదు పడినా కూడా లేచినందుకు నాకు ఆదర్శం అంటాడు యువత ఆ స్టేజిలో ఉండాలి. మనకు నీస్వార్థమైన నాయకులు ఉండాలి పట్టుదల ఉన్న నాయకత్వం అంటే ఏదైనా సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎన్నో కేసులు అనుభవించి పోరాటం చేసిన వ్యక్తిగా ప్రజా సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తిగా ఒక బహుజన బిడ్డగా మన ముందుకు వస్తున్నందుకు మనందరం ఆదరించి అతని చట్టసభలలోకి పంపిస్తే మన అందరి జీవితాలు బాగుపడతాయని అన్నారు మూడు జిల్లాల నుండి వచ్చిన మీ అందరికీ ఒకటి చెప్తున్నాను వివిధ పార్టీలలో ఉన్న మన మిత్రులకు బంధువులకు అందరికీ మనమే నాయకత్వం వహించి మన కృష్ణ అన్నని గెలిపించాలని అన్నారు .

నలమాస కృష్ణ గౌడ్

ఈ సందర్భంగా మాట్లాడుతూ మూడు జిల్లాల నుండి వచ్చిన మిత్రులందరికీ నమస్కరిస్తూ సమాజం మారాలి మారాలి అనేదినా చిన్నతనం నుండి వింటూ వస్తున్నాను సమాజం మారాలంటే మనం మారాలి ఈరోజు రాష్ట్రంలో దేశంలో అధికారమే ఆయుధం అంటూ ప్రజలను దోచుకుని తింటున్న రాజకీయ రాబంధువులను చూస్తూ వస్తున్నానని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ జాబితాలో అభ్యర్థుల ప్రకటన ప్రధాన పార్టీలు విడుదల చేశాయని అందులో మన గ్రాడ్యుయేట్స్ కోసం ఉపాధ్యాయుల కోసం ఉద్యోగుల మన కడుపు మార్చుకునే వాళ్లకోసం అవమానాలను ఎదుర్కొనే వాళ్లకు కోసం పనిచేసే నాయకుడుఒక్కరూ కనిపించడం లేదంటూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన వర్గాలు ఎవరుకనబడడం లేదని ఈ సమాజంలో జరిగే అన్యాయాన్ని ప్రతిఘటిం చాలని అప్పుడే నిర్ణయించుకోవడం జరిగిందని నిర్ణయం తీసుకోవడానికి అనేకమంది లాయర్లు డాక్టర్లు ప్రజా సంఘాల నాయకులు ప్రోత్సహించి కృష్ణ నీవు ఈ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో పోటీ చేయాలి మన బహుజన బిడ్డల కోసం కొట్లాడాలని రాజ్యాంగబద్ధంగా వచ్చిన చట్ట సభల్లో మన గొంతును వినిపించాలనిఅన్నారు తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీలకంగా పనిచేసిన నాయకుడిగా అనేక కష్టనష్టాలు ఎదుర్కొని మీ అందరి ఆశీర్వాదంతో భాగస్వామ్యంతోనే మీ ముందుకు రావడం జరుగుతుంది అని నా ఎజెండా నిరుద్యోగుల ఎజెండా అంటూ వచ్చారు గతంలో నేను జైలుకు పోయినా నిర్బంధాలు ఎదుర్కొన్న ఏ పదవి పొందలే ఏ పదవి కోసం ఆశపడలే ఏ పార్టీకి చింతన చేరలేదని నేను ప్రజల కోసం పనిచేసిన ప్రజల కోసం పనిచేస్తూనే ఉన్నా ప్రజల కోసం పని చేయాలనుకుంటున్నా అందుకొరకే నేను సరైన అభ్యర్థిని అని అన్నారు ఈ తెలంగాణ నిర్మాణం కోసం భావితరాల భవిష్యత్తు కోసం పనిచేస్తానని తెలిపారు తెలంగాణ ఆత్మ గౌరవం కోసం పోరాటం చేస్తానన్నారు నేను ప్రజల గొంతుకనై ప్రజల తరఫున చట్టసభలలో మాట్లాడతానన్నారు అందుకే తనని ఎమ్మెల్సీ అభ్యర్థిగా గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పసునూరి రవీందర్, డాక్టర్ శ్రీకాంత్ అడ్వకేట్, బండి సృజన్ గౌడ్, అంబాల నారాయణ గౌడ్, కొల్లూరు సత్యనారాయణ, పాయం సత్యనారాయణ, అడ్వకేట్ రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు దీపావళి కానుక – మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ ధర భారీగా తగ్గింపు



హైదరాబాద్:తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను ప్రకటించింది. మెట్రో-ఆర్టీసీ కామన్? పాస్ ధరలను భారీగా తగ్గించింది. రూ.8500 ఉన్న నెలవారీ పాస్ ధరను రూ.4 వేలకు తగ్గించినట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్?లో పోస్ట్ చేశారు. ప్రజలపై రవాణా ఖర్చుల భారం తగ్గించి, సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.సామాన్య ప్రజలకు ఎంతో ఊరటఈ ఉమ్మడి పాస్? ధరల తగ్గింపుతో వినియోగదారులకు రూ.4,500 ఆదా అవుతుంది. రోజువారీ వినియోగదారులకు రూ.125 ఆదా అవుతుంది. నవంబర్ 8 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఇందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత సంస్థలను ప్రభుత్వం ఆదేశించింది. ప్రజల సంక్షేమం, ప్రయాణికుల ఆర్థిక ప్రయోజనాలకు పెద్ద పీట వేస్తూ తీసుకున్న ఈ నిర్ణయం సామాన్య ప్రజలకు ఎంతో ఊరటనిస్తుందని విశ్వసిస్తున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు."ప్రస్తుతం రోజువారీగా ఉన్న కామన్ పాస్? ధరను రూ.400 నుంచి రూ.275కు తగ్గించాం. ఇందులో రూ.200 మెట్రో ప్రయాణానికి, రూ.75 ఆర్టీసీ సంస్థకు కేటాయించాం. ఈ పాస్ ద్వారా రోజుకు 4 సింగిల్ జర్నీలకు అనుమతి ఉంటుంది. ప్రస్తుతం రూ.8,500గా ఉన్న నెలవారీ మెట్రో-ఆర్టీసీ ప్రయాణ పాస్ ధరను రూ.4,000కు తగ్గించాం. ఇందులో రూ.3,000 మెట్రోకు, రూ.1,000 ఆర్టీసీ ప్రయాణానికి కేటాయించాం. ఈ పాస్ ద్వారా నెలలో గరిష్ఠంగా 50 ట్రిప్పులకు అనుమతి ఉంటుంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణానికి ఎలాంటి పరిమితులు ఉండవు" – పొన్నం ప్రభాకర్, రవాణా శాఖ మంత్రిఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో మెట్రో రైళ్లతో పాటు తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లోనూ ప్రయాణం కోసం ఈ కామన్? పాస్‌ను గత నెలలో ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే ముందుగా నిర్ణయించిన ధరలు అధికంగా ఉండటంతో ప్రయాణికుల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా నెలవారీ పాస్ ధర రూ.8,500గా నిర్ణయించడంతో అనుకున్నంతగా స్పందన రాకపోగా, సోషల్? మీడియాలో తీవ్ర విమర్శలు వచ్చాయి.ఈ నేపథ్యంలో ధరలు తగ్గించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మెట్రో రైలు సలహాదారు ఎన్వీఎస్ రెడ్డితో చర్చలు జరిపారు. ఆ ధరను రూ.4,000కు పరిమితం చేయాలని ప్రతిపాదించారు. ఇందులో ఆర్టీసీకి రూ.1,000, మిగిలిన రూ.3,000 మెట్రోకు కేటాయించేలా ఒప్పందానికి వచ్చారు.

'కూకట్‌పల్లిలో ఒక్క ఎకరం అమ్మలేదు'.. ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధవరం సవాల్



హైదరాబాద్, నవంబర్ 6: కూకట్‌పల్లి భూములకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎమ్మెల్యే మాధ వరం కృష్ణారావు సవాల్ విసిరారు. ఏబీఎన్ ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లిలో తాము ఒక్క ఎకరం కూడా అమ్మలేదని.. నిరూపిస్తే వాళ్ల ఇంట్లో ఊడిగం చేస్తానంటూ ఏబీఎన్ వేదికగా ప్రభుత్వానికి ఛాలెంజ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హైదరాబాద్ నగరంపై కనీస అవగాహన లేదని విమర్శించారు.మియాపూర్ భూముల కోసం తాము పోరాడితే.. ఆర్డర్ కాపీ రాకముందే భూముల వేలానికి సిద్ధమయ్యారంటూ ప్రభుత్వంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. హౌసింగ్ బోర్డ్ భూములను ఇష్టానుసారంగా అమ్ముకుంటున్నారని ఆరోపించారు. రూ.50 కోట్ల చెరువుల మీద పెట్టి.. వేల కోట్ల విలువగల భూములు అమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. పేదలకు సంబంధించిన భూములు అమ్ముతున్నారని.. ఈ విషయంలో ఎట్టిపరిస్థితిలో ఊరుకునేది లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వ్యాఖ్యానించారు.

ఓపీఎస్, సీపీఎస్ కోరుతూ.. ఓయూలో 1500 మంది నాన్ టీచింగ్ స్టాఫ్ ర్యాలీ




హైదరాబాద్ : ఉస్మానియా యూనివర్సిటీలోని నాన్ టీచింగ్ సిబ్బంది ఉద్యమిస్తోంది. సుమారు 1500 మంది బోధనేతర సిబ్బంది.. నవంబర్ 4వ తేదీన వర్సిటీలో భారీ ర్యాలీ తీయనున్నారు. వర్సిటీలో శ్రమదోపిడీ జరుగుతోందని నాన్ టీచింగ్ స్టాఫ్ జాయింట్ యాక్షన్ కమిటీ తన ప్రకటనలో ఆరోపించింది. 2001 నుంచి 2004 మధ్య నియమితులైన ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్న ప్రధాన డిమాండ్‌ను బోధనేతర ఉద్యోగులు వ్యక్తం చేశారు. 2004 తర్వాత నియమితులైన వారికి సీపీఎస్ పెన్షన్ విధానం ఇవ్వాలని కోరుతున్నారు. ఎన్జీవోస్, టెక్నికల్, ఎంప్లాయిస్ అసోసియేషన్లకు సంబంధించిన అన్ని ఇంటర్నల్ నోటిఫికేషన్లు ప్రమోషన్లను భర్తీ చేయాలన్నారు. ఎల్ఐసీ లింక్డ్ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్, సీపీఎస్ విధానాలను అమలు చేయాలని నాన్ టీచింగ్ ఉద్యోగులు కోరుతున్నారు. వర్సిటీలోని ఆర్ట్స్ కాలేజీ నుంచి అడ్మినిస్ట్రేషన్ ఆఫీసు వరకు ఉద్యోగులు ర్యాలీ తీయనున్నారు.

తెలంగాణ సీఐడీ చేతికి సరికొత్త అస్త్రం – ఎంతమందిలో ఉన్నాక్షణాల్లో నేరస్థుల గుర్తింపు!

హైదరాబాద్:అత్యాధునిక టెక్నాలజీ వినియోగంలో ముందుంటున్న తెలంగాణ పోలీసుల చేతిలో మరో అధునాతన నేర పరిశోధన అస్త్రం వచ్చి చేరింది. ఫేస్ రికగ్నిషన్‌లో కీలకమైన అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్‌ను తాజాగా సమకూర్చుకున్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే దర్యాప్తు అధికారులు ఈ సెర్చ్‌టూల్‌ను వినియోగించే సదుపాయం గురువారం నుంచి అందుబాటులోకి వచ్చింది.

నేర ఛేదనలో కీలకం కానున్న సరికొత్త టూల్‌పాత నేరస్థులు, అనుమానితుల గుర్తింపులో ఈ అంబిస్ మొబైల్ ఫేస్ సెర్చ్ టూల్ కీలకం కానుంది. ఉదాహరణకు జన సమర్థం ఎక్కువగా ఉండే ప్రాంతంలో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా సంచరిస్తుండటం అక్కడే ఉన్న ఓ పోలీస్ అధికారి కంటపడింది. అతడు కరడుగట్టిన పాత నేరస్థుడనే అనుమానంతో వెంటనే అతడి ఫొటో తీసి దాన్ని తన స్మార్ట్?ఫోన్?లో ఉన్న ఓ యాప్‌లో అప్‌లోడ్ చేశారు.15 సెకన్లలోనే అతడి క్రైమ్ హిస్టరీ సెల్‌ఫోన్ తెరపై ప్రత్యక్షమైంది. ఇంటర్? స్టేట్? నేరస్థుడైన అతడిపై గతంలో 10 కేసులతో పాటు నాన్ బెయిలబుల్ వారంట్లు పెండింగ్‌లో ఉన్నట్లుగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. పోలీస్? స్టేషన్?కు తీసుకెళ్లి విచారించడంతో భారీ చోరీకి పథకం రచించి హైదరాబాద్ నగరం వచ్చినట్లు తేలింది. ఈ సరికొత్త టూల్? ఇలాంటి నేరాలు ఎన్నింటినో కట్టడి చేసేందుకు పోలీసులకు ఉపకరిస్తుంది.క్షణాల్లో నేరస్థులను గుర్తించేలాతెలంగాణ సీఐడీ డేటాబేస్‌లో ఉన్న దాదాపు 9.8 లక్షల మంది పాత నేరస్థుల ముఖాలతో పాటు నేర రికార్డులను ఈ టూల్ ద్వారా అనుసంధానించారు. తెలంగాణ, ఏపీ రాష్ట్రాలకు చెందిన పాత నేరస్థులతో పాటు ఇప్పటికే తెలంగాణ పోలీస్ రికార్డుల్లో ఉన్న కరడుగట్టిన అంతర్రాష్ట్ర నేరస్థుల ఫొటోలు, వివరాలు ఈ జాబితాలో ఉన్నాయి.క్షేత్రస్థాయిలో ఎవరైనా అనుమానితుడు పోలీసుల కంట పడినట్లయితే అక్కడికక్కడే క్షణాల్లో అతడిపై ఏమైనా నేరచరిత్ర ఉందా అని తెలుసుకోవడం సులభతరం అవుతుంది. గతంలో అయితే అలాంటి అనుమానితుడిని ఫొటో తీసి సీఐడీ హెడ్? క్వార్టర్?కు పంపేవారు. అక్కడి సిబ్బంది తమ డేటాబేస్‌లోని ఫొటోలతో సరిపోల్చి చెప్పాల్సి వచ్చేది. దీనివల్ల కాలయాపన జరిగేది. తాజాగా అందుబాటులోకి వచ్చిన టూల్‌తో ఈ సమస్య ఉండదు.వీడియోలతోనూ శోధించవచ్చుసీసీటీఎన్ఎస్(క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ సిస్టమ్), దర్పణ్ సహా నేర పరిశోధనకు అందుబాటులో ఉన్న వనరుల నుంచి సేకరించిన సుమారు 9.8 లక్షల ఫొటోలు, వివరాలతో కూడిన డేటాబేస్‌ను ఈ టూల్ శోధిస్తుంది. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే పోలీసులు, ఫొటోలు మాత్రమే కాకుండా వీడియో క్లిప్‌లను సైతం పంపించొచ్చు.వాటినీ యాప్ ఫేషియల్ డేటాబేస్‌లో వేగంగా శోధించగలుగుతుంది. ఈ యాప్‌ను వినియోగించిన సమయం, తేదీ, లొకేషన్?తో పాటు శోధన కార్యకలాపాల వివరాలు నిక్షిప్తమవుతాయి. టూల్ వినియోగంలో జవాబుదారీతనం పెంచేందుకు జియోట్యాగ్డ్? ఆడిట్ ట్రయల్?ను నిర్వహించనున్నారు.

హైదరాబాద్‌లో కమ్ముకుంటున్న చిమ్మచీకట్లు – ఈ నగరానికి ఏమైంది?



హైదరాబాద్ : కాలనీలు, ముఖ్యమైన? రహదారులు అనే తేడా లేకుండా హైదరాబాద్?లో పలు ప్రాంతాల్లో చిమ్మచీకట్లు నెలకొంటున్నాయి. క్యూర్ (కోర్? అర్బన్ రీజియన్) పరిధిలోని 3 మున్సిపల్ కార్పొరేషన్లలో వీధిలైట్ల నిర్వహణకు సంబంధించిన టెండర్?ను ఆమోదించకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వం, దీనికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయని మూడు కార్పొరేషన్ల మున్సిపల్ కమిషనర్లే ఈ సమస్యకు ప్రధాన కారణంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు, గంజాయి బ్యాచ్?ల ఆగడాలు, చోరీలు, దారి దోపిడీలు, ఆకతాయిల వేధింపులు వెలుగు చూస్తున్న సమస్యపై 'ఈనాడు-ఈటీవీ భారత్?' క్షేత్రస్థాయి పరిశీలన కథనం.రెండేళ్లుగా అంధకారమే హైదరా బాద్ నగరంలో 29 మే 2017 నుంచి ఏప్రిల్ 2024 వరకు కాంట్రాక్టులో భాగంగా ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థ వీధిలైట్ల నిర్వహణను చూసింది. టెండర్ గడువు పూర్తయ్యాక మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో సర్కిళ్ల వారీగా కాంట్రాక్టర్లను నియమించుకుని అధికారులు నిర్వహణ పనులను పర్యవేక్షిస్తున్నారు. మూడు కార్పొరేషన్ల ఏర్పాటు సమయంలో ఎలక్ట్రికల్ ఇంజినీర్లను జీహెచ్ఎంసీ తిరిగి వారి మాతృ సంస్థకు పంపింది. సివిల్ ఇంజినీర్లకు అదనపు బాధ్యతగా వీధి లైట్ల నిర్వహణను అప్పగించడంతో వారు వాటిని పూర్తిగా పట్టించుకోవడం మానేశారు. నిర్వహణ చూడటానికి అవసరమైన పరికరాల కొనుగోలు చేయడం కూడా నిలిచిపోయింది. ఎందుకు కొనట్లేదని ఇంజినీర్లను వివరణ కోరితే, కొత్త నిర్వహణ ప్రాజెక్టు టెండరు ప్రక్రియ పూర్తయిందని చెబుతున్నారు.గంజాయి ముఠాలుసీతాఫల్‌మండి జంక్షన్? నుంచి ఇఫ్లూ(ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ యూనివర్సిటీ) మీదుగా తార్నాక, ఓయూ రోడ్లపై ఒక్క లైటూ వెలగట్లేదు. అదే అదనుగా ఇక్కడ యువకులకు గంజాయి అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయని, తాగిన మత్తులో కొందరు రోడ్లపై వాహనాలు వెళుతున్న క్రమంలో నానా హంగామా చేస్తున్నారంటూ స్థానికులు తీవ్రంగా గగ్గోలు పెడుతున్నారు.బేగంపేట మారిగోల్డ్ హోటల్ నుంచి సత్యం సినిమా టాకీస్ వరకు, బేగంపేట ఫ్లైఓవర్? నుంచి సికింద్రాబాద్ వరకు ప్రధాన రహదారిపై ఏ మాత్రం లైట్లు వెలగట్లేదు. సుచిత్ర హైవేపై దిగి, కాలినడకన డెయిరీఫామ్ రోడ్డుకు వెళ్లే వారు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని నడవాల్సి వస్తోంది. సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి రోడ్డు అంధకారంగా మారింది.అశోక్‌నగర్, ముషీరాబాద్ ఎక్స్‌రోడ్డు జంక్షన్?, రాంనగర్ రహదారిలో ఆర్నెల్లుగా లైట్లు వెలగట్లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి మాదాపూర్ వరకు పూర్తిగా చీకటిగా ఉంటోంది. ఆర్టీసీ క్రాస్? రోడ్డు స్టీలు వంతెన, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45 స్టీలు బ్రిడ్జి, దుర్గం చెరువు బ్రిడ్జిపైనా చీకటిగానే ఉంటోంది. హిమాయత్‌నగర్-నారాయణగూడ, వైఎంసీఏ గ్రౌండ్-కోఠి, రాణిగంజ్-సికింద్రాబాద్, బషీర్‌బాగ్, బర్కత్‌పురా, చిలకగూడ ఎక్స్‌రోడ్డు నెలల తరబడి చీకటిమయంలోనే ఉన్నాయి.9 వేల ఫిర్యాదులుజీహెచ్?ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరి మున్సిపల్? కార్పొరేషన్ల పరిధిలో వీధి దీపాలపై 9 వేల ఫిర్యాదులు పెండింగులో ఉండటం పరిస్థితికి అద్దం పడుతోంది. ప్రజావాణి ఎక్స్ 'మైక్యూర్ మొబైల్ యాప్'లో వచ్చే వినతులను కూడా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కొన్ని ప్రాంతాల్లో లైమర్లు లేకపోవడంతో 24 గంటల పాటు లైట్లు వెలుగుతూనే ఉంటున్నాయి. మాన్యువల్‌గా లైట్లను వెలిగించాల్సిన ప్రాంతాలకు సంబంధింత లైన్‌మెన్లు వెళ్లడం లేదు.

హైదరాబాద్‌లో కల్తీ పాల తయారీ గుట్టురట్టు.. 100 లీటర్ల సీజ్



హైదరాబాద్, నవంబర్ 6: భాగ్యనగరంలో కల్తీ పాల తయారీ కలకలం రేపుతోంది. కల్తీ పాలను తయారు చేస్తున్నట్లు పక్కా సమాచారంతో సదరు కేంద్రంపై ఎస్‌వోటీ పోలీసులు దాడులు నిర్వహించారు. ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పోచారం గ్రామంలో కల్తీ పాల తయారీ కేంద్రంపై ఎస్‌వోటీ మహేశ్వరం జోన్ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడిని కలిపి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. అంతేకాకుండా ఇలా తయారు చేసిన కల్తీ పాలను హైదరాబాద్‌లోని వినియోగదారులకు సరఫరా చేస్తున్నట్లు అధికారుల దాడుల్లో బయటపడింది.కల్తీ పాల తయారీ, సరఫరా చేస్తున్న ఆండే శ్రీశైలంను(43) కూా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు శ్రీశైలం.. పోచారం గ్రామంలో నివాసం ఉంటూ పాల వ్యాపారం నిర్వహిస్తున్నట్లు గుర్తించారు. ఈ క్రమంలో100 లీటర్ల కల్తీ పాలతో పాటు1 లీటర్ హైడ్రోజన్ పెరాక్సైడ్, ధోల్‌పూర్ పాలపొడి ప్యాకెట్లు 35(ఒక్కోటి కిలో) అధికారులు సీజ్ చేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కల్తీ పాలను తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారి పట్ల కఠిన చర్యలు తప్పని పోలీసులు హెచ్చరించారు.

అక్రమాస్తుల కేసులో డీఎస్పీ భీమ్ రెడ్డికి షాక్.. బినామీ ఆస్తుల అటాచ్



హైదరాబాద్, నవంబర్ 6: నగరంలో ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో సస్పెన్షన్‌లో ఉన్న డీఎస్పీ సంకిరెడ్డి భీమ్ రెడ్డికి ఆదాయపు పన్ను శాఖ అధికారులు షాక్ ఇచ్చారు. ఆయనకు చెందినవిగా భావిస్తున్న బినామీ ఆస్తులపై కీలక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో సుమారు రూ.59.4 లక్షల విలువైన ఆస్తులను అధికారులు అటాచ్ చేశారు.సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని ముత్తంగి బృందావన్ గార్డెన్స్‌లో 200 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న రెండు ఇళ్లను గుర్తించి జప్తు చేశారు. రికార్డుల్లో ఒక్కో ఇంటి విలువ రూ.14.2 లక్షలుగా నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ ఇళ్లను జీపీఆర్ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ జి.కల్యాణ్ బాబు 2023 జూలైలో ఇంద్రకిరణ్‌కు గిఫ్ట్‌గా ఇచ్చినట్లు ఐటీ విచారణలో వెల్లడైంది. అనంతరం ఎలాంటి నగదు చెల్లింపులు జరగకుండానే ఇళ్లను ఇంద్రకిరణ్ పేరుతో బదిలీ చేసినట్లు అధికారులు ఆధారాలు సేకరించారు. ఇంద్రకిరణ్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా ఈ ఆస్తుల వెనుక అసలు లబ్ధిదారుడు డీఎస్పీ భీమ్ రెడ్డేనని అధికారులు గుర్తించినట్లు సమాచారం.

క్యూర్ పరిధిలో ఊరిస్తున్న అదృష్టం – కొందరు లబ్ధిదారులు వెనక్కి తగ్గడంతో మళ్లీ లాటరీ తీయనున్న అధికారులు



సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఈ పథకం కింద ఇప్పటికే ఎంతో మంది లబ్ధి పొందారు. అయితే ఈ పథకాన్ని క్యూర్ పరిధిలోనూ అమలు చేయాలని నిర్ణయించింది. దానికి అనుగుణంగానే సన్నాహాలు చేశారు. 'ఇందిరమ్మ ఇళ్ల టవర్స్' కోసం వేలాది దరఖాస్తులు అందాయి. వీటిని పలు దశల్లో పరిశీలించి, లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే ఎంపికైన వారిలో కొందరు ఆర్థిక కారణాలు లేదా ఇతర కారణాల వల్ల వెనక్కి తగ్గారు. దాంతో వారి స్థానంలో మరికొందరిని మళ్లీ లాటరీ తీసి ఎంపిక చేయనున్నారు.తప్పుకున్న లబ్ధిదారులు నిర్మించనున్న ఫ్లాట్ల సంఖ్యకు సరిపడా లబ్ధిదారులను ఎంపిక చేసినప్పటికీ, డబ్బు చెల్లించే సమయంలో కొందరు తప్పుకున్నారు. మొదటి దశలో ప్రకటించిన 16 నియోజక వర్గాల్లో ఒకటి-రెండు నియోజకవర్గాలు మినహా మిగిలిన అన్నింటిలోనూ మళ్లీ లాటరీ నిర్వహించాల్సి వచ్చింది. నియోజకవర్గంలో నిర్మించనున్న 480 ఫ్లాట్ల కోసం (సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 140 ఫ్లాట్లు) లబ్ధిదారులను ఎంపిక చేశారు.అంతేకాకుండా ప్రతి నియోజకవర్గానికి గరిష్ఠంగా 120 మందిని లాటరీ ద్వారా ఎంపిక చేసి వెయిటింగ్ లిస్ట్?లో ఉంచారు. ఇలా చేసినప్పటికీ, అనేక నియోజకవర్గాల్లో ఫ్లాట్ల కోసం ఎంపికైన వారు అనర్హులుగా తేలారు. వెయిటింగ్ లిస్టులో ఉన్నవారిని వారి స్థానంలో చేర్చినప్పటికీ, మొత్తం ఫ్లాట్లకు సరిపడా లబ్ధిదారులు లేరు. దీనివల్ల మళ్లీ లాటరీ నిర్వహించడం అనివార్యమైంది.దాదాపు అన్నీ నియోజక వర్గాల్లో లాటరీ లాటరీ ప్రక్రియ మొదలైనప్పుడు, ఖైరతాబాద్ నియోజకవర్గంలో మాత్రమే మళ్లీ లాటరీ అవసరమవుతుందని అధికారులు భావించారు. కానీ, దాదాపు అన్ని నియోజకవర్గాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఒకవేళ దరఖాస్తుదారుడు తప్పు నియోజకవర్గాన్ని ఎంచుకున్నట్లయితే వారు లాటరీలో గెలిచినప్పటికీ వారిని పరిగణనలోకి తీసుకోరు. ఒకవేళ వారు నిజంగానే అర్హులని తేలితే వారు ప్రస్తుతం ఉంటున్న నియోజకవర్గంలో నిర్మిస్తున్న టవర్లలో ప్రాధాన్యత కల్పించాలని హౌసింగ్ బోర్డు యోచిస్తోంది. మిగిలిన ఫ్లాట్లకు ఈనెల 4న లాటప్రస్తుతం ఖైరతాబాద్‌లో లాటరీ ద్వారా కేటాయించాల్సిన ఫ్లాట్లు చాలా ఉన్నట్లు సమాచారం. (ఇన్‌స్టాల్‌మెంట్లు) చెల్లించిన వారి వివరాలను, ఖాళీగా ఉన్న ఫ్లాట్ల వివరాలను అధికారులు సేకరించారు. దీని ఆధారంగా, 4వ తేదీన ఆన్‌లైన్ ద్వారా లాటరీ నిర్వహించనున్నారు.

ఢిల్లీలో కఠినంగా కాలుష్య నియంత్రణ చర్యలు.. ఒక్కరోజే రూ.60 లక్షల జరిమానాలు

న్యూఢిల్లీ: : ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలు కఠినంగా అమలు చేస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘించిన వాహనాల యజమానులకు భారీగా జరిమానాలు విధించారు. వింటర్ యాక్షన్ ప్లాన్ అమల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం రూ.68.4 లక్షల జరిమానా వేశారు. ఆరోజు దాదాపు 15 వేల వాహనాలను తనిఖీ చేశారు. 1539 వాహనాలను బార్డర్ పాయింట్ల తిప్పి పంపారు. పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ (పీయూసీసీ) ఉల్లంఘనల కింద 566 చలానాలు జారీ చేశారు. ఈ మేరకు ఢిల్లీ ప్రభుత్వం ఒక నివేదికను విడుదల చేసింది. ఆ నివేదిక ప్రకారం.. పీయూసీసీ ఉల్లంఘనలకు రూ.56.6 లక్షలు, సరిహద్దుల వద్ద ఆంక్షల ఉల్లంఘనలకు రూ.2 లక్షలు, నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టినందుకు రూ.9.8 లక్షల మేర జరిమానా వేశారు. ఆదివారం 14,930 వాహనాలను ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు, రవాణా శాఖ అధికారులు తనిఖీ చేశారు. వాటిలో 1400 వెహికల్స్‌ను వెనక్కి పంపారు. 62 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వెనక్కి పంపిన వాహనాల్లో 140



తేలికపాటివి కాగా, 54 లైట్ కమర్షియల్ వెహికల్స్, 95 హెవీ గూడ్స్ వెహికల్స్, 34 బస్సులు ఉన్నాయి. దీపావళి పండగ సందర్భంగా దిల్లీ-చీజ= ప్రాంతంలో పర్యావరణ హిత బాణాసంచా కాల్చేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. కేవలం నవంబర్ 7, 8 తేదీల్లో అది కూడా ఉదయం 6నుంచి 7గంటల వరకు, మళ్లీ సాయంత్రం 8నుంచి 10గంటల మధ్య మాత్రమే హరిత టపాసులు పేల్చుకోవాలని స్పష్టంచేసింది. ఆస్పత్రులు, నర్సింగ్‌హోమ్‌లు, విద్యా సంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రాథమిక, జిల్లా ఆరోగ్య కేంద్రాలతోపాటు సైలెన్స్ జోన్‌లుగా నోటిఫై చేసిన అన్ని ప్రాంతాలకు 300 మీటర్ల పరిధి లోపు ఎలాంటి క్రాకర్స్ పేల్చడానికి అనుమతి లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. బేరియంతో తయారైన బాణాసంచాతో పాటుగా గ్రీన్‌క్రాకర్స్‌గా ధ్రువీకరించని బాణాసంచా విక్రయాలను ఎట్టిపరిస్థితుల్లో జరగకుండా గట్టి చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. అలాగే హండ్రెడ్ వాలా, తౌజండ్ వాలా వంటి మాలల వంటి టపాసులను పేల్చకుండా చూడాలని ఆదేశించింది. నవంబర్ 9 నుంచి టపాసులపై మళ్లీ పూర్తి స్థాయి నిషేధం అమల్లోకి వస్తుందని పేర్కొంది.అలాగే 1423 టూ వీలర్లు, త్రీ వీలర్లను చెక్ చేసి 789 వాహనాలను వెనక్కి పంపారు. వాటిలో 38 వెహికల్స్ సీజ్ చేశారు.కాగా.. కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్, ఎలక్ట్రిక్ వాహనాలు, అత్యవసర సర్వీసుల కోసం ఉపయోగించే వాహనాలకు ఆంక్షల నుంచి మినహాయింపు ఇచ్చారు. వింటర్ యాక్షన్ ప్లాన్ ఆంక్షలు ఈనెల 1 నుంచి వచ్చే ఫిబ్రవరి 28 వరకు అమల్లో ఉంటాయి. ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు వింటర్ యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్నారు.: కాంగ్రెస్


పంజాబ్‌లో కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో భారీ అగ్నిప్రమాదం.. నాలుగు బోగీలు దగ్ధం



పంజాబ్: సరాయ్ బంజారా రైల్వే స్టేషన్ సమీ పంలో ఘోర రైలు ప్రమాదం సంభవించింది. కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు చెందిన నాలుగు కోచ్ లలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో నాలుగు బోగీలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. అయితే, ఇప్పటివరకు ఎలాం టి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.రైల్వే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. అమృత్‌సర్ నుంచి న్యూ జల్పాయ్‌గురి వెళ్తున్న 12508 నంబర్ కర్మభూమి ఎక్స్‌ప్రెస్‌లో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. సరాయ్ బంజారా స్టేషన్ సమీ పానికి రాగానే ఇంజిన్ నుంచి ఐదో బోగీలో తొ లుత మంటలు కనిపించాయి. ఆ తర్వాత మరో మూడు బోగీలకు వ్యాపించాయి. దీంతో రైలు లోని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గుం ్యారు. డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి రైలును నిలిపివేయడంతో ప్రయాణికులంతా సురక్షితంగా దిగిపోయారు.ప్రయాణికులు పెను ముప్పు నుంచి తప్పించుకోవడంతో భారీగా ప్రా ణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, అత్యవసర సిబ్బంది వెంటనే ఘటనాస్థలికి చేరుకున్నారు. మంటలను ఆర్పే ందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. రైలు బోగీల్లో పెద్దఎత్తున మంటలు ఎగసిపడుతుండటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. ఘటనపై విచారణ చేపట్టిన అధికారులు షార్ట్ సర్క్యూట్ కారణంగానే అగ్నిప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తు న్నారు. అయితే, ప్రమాదానికి కచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

తరుణ్ తేజ్‌పాల్‌కు సుప్రీంకోర్టులో షాక్.. దీపావళి బెయిల్ పిటిషన్ తిరస్కరణ

తెహెల్కా :తెహెల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు ఎదురుదెబ్బ తగిలింది. 2013 నాటి అత్యాచార కేసులో ఆయనకు విధించిన పదేళ్ల జైలుశిక్షను నిలిపివేయడానికి, దీపావళి సందర్భంగా మధ్యంతర బెయిల్ మంజూరు చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. తన శిక్షను నిలిపివేయాలని కోరుతూ తేజ్‌పాల్ దాఖలు చేసిన పిటిషిన్ విచారణ సందర్భంగా.. జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ ప్రసన్న బి వరాలేలతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది.



తనపై వచ్చిన అభియోగాన్ని, శిక్షను సవాల్ చేస్తున్న తేజ్‌పా ల్‌కు ఉపశమనం కల్పించేందుకు తాము సుము ఖంగా లేమని ధర్మాసనం పేర్కొంది.కాగా.. బాంబే హైకోర్టు తీర్పుపై తేజ్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉండగా.. దీపావళి సందర్భంగా మధ్యంతర బెయిల్ కోరుతూ ఆ యన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తేజ్‌పాల్ తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయ ావాది కపిల్ సిబల్.. దీపావళికి తేజ్‌పాల్‌ను ఇంటికి పంపేందుకు అనుమతించాలని అభ్యర్థించారు. అయితే.. ఈ వాదనల్ని గోవా ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వ్యతిరేకించారు

ట్రంప్ ఇక 'లేమ్ డక్'- కీలక నిర్ణయాలకు డెమోక్రాట్ల అడ్డంకులు: శశి థరూర్

న్యూఢిల్లీ: అమెరికా మధ్యంతర ఎన్నికల ఫలితాలు అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కొత్త సవాళ్లు విసురుతున్నాయి. ఇప్పటివరకు తన నిర్ణయాలతో ముందుకెళ్లిన ట్రంప్‌కు ఇకపై దేశీయ వ్యవహారాల్లో ప్రతిఘటన ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. కాంగ్రెస్‌లో డెమోక్రాట్ల బలం పెరగడంతో కీలక చట్టాలు, నియామకాల విషయంలో ట్రంప్‌కు ఇబ్బందులు తప్పకపోవచ్చని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ అభిప్రాయపడ్డారు. అమెరికా రాజకీయాల్లో ఇటువంటి పరిస్థితిని 'లేమ్ డక్' అని పిలుస్తారని వివరించారు.మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు రెండు సభల్లోనూ ఆధిక్యం సాధించే పరిస్థితి కనిపిస్తోందని థరూర్ పేర్కొన్నారు. దీంతో ట్రంప్ కొత్తగా పెద్ద చట్టాలను తీసుకురావడం అంత సులభం కాదన్నారు. ఏదైనా ముఖ్యమైన నిర్ణయం తీసుకోవాలన్నా, దానికి అవసరమైన మద్దతు కూడగట్టుకోవాల్సి ఉంటుందని చెప్పారు.



ముఖ్యంగా అమెరికాలో రాయబారుల నియామకానికి కూడా సెనేట్ ఆమోదం తప్పనిసరి అని గుర్తుచేశారు. ప్రస్తుతం సెనేట్ డెమోక్రాట్ల చేతుల్లోకి వెళ్లడంతో ట్రంప్ ప్రతిపాదనలకు వారు సులభంగా అంగీకరించకపోవచ్చని వివరించారు.అయితే ట్రంప్‌ను పూర్తిగా బలహీనమైన అధ్యక్షుడిగా చూడకూడదని థరూర్ స్పష్టం చేశారు. దేశీయ వ్యవహారాల్లో ఆయనకు కొన్ని పరిమితులు ఎదురైనా, విదేశాంగ విధానంలో మాత్రం ఇంకా చాలా స్వేచ్ఛ ఉందన్నారు. అమెరికా అధ్యక్షుడికి ఉన్న అధికారాలు భారతదేశంలో రాజ్యాంగపరంగా ఏ ఒక్క వ్యక్తికీ ఉండవని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఆమోదం లేకుండానే అధ్యక్షుడు తీసుకోగలిగే నిర్ణయాలు కూడా చాలా ఉంటాయని చెప్పారు. అందువల్ల మధ్యంతర ఎన్నికల ఫలితాలతో ట్రంప్ అధికారాలన్నీ తగ్గిపోయాయని భావించడం సరికాదన్నారు.భారత్‌తో సంబంధాల్లో మార్పు ఉంటుందా?అమెరికా ఎన్నికల ఫలితాలు భారత్‌పై ఎలాంటి ప్రభావం చూపుతాయన్న అంశంపైనా థరూర్ స్పందించారు. వాషిం గ్టన్‌తో భారత్ ఇప్పటివరకు వ్యవహరిస్తున్న ట్రంప్ ప్రభుత్వంతోనే ఇకపైనా చర్చలు కొనసాగించాల్సి ఉంటుందని చెప్పారు. ఎన్నికల ఫలితాల కారణంగా భారత్‌తో అమెరికా వ్యవహారశైలిలో వెంటనే పెద్ద మార్పులు వస్తాయని ఆశించకూడదన్నారు. విదేశాంగ విధానానికి సంబంధించి మనం ఇప్పటికే పరిచయమున్న అదే ట్రంప్ యంత్రాంగంతో చర్చలు జరపాల్సి ఉంటుందని వివరించారు. అమెరికా అంతర్గత రాజకీయాల్లో వచ్చిన మార్పులు భారత్‌కు కొన్ని విషయాల్లో అనుకూలంగా మారే అవకాశం ఉందని కూడా థరూర్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులకు పరిస్థితులు కొంత మెరుగుపడవచ్చన్నారు. ఎన్నికల ప్రచార సమయంలో 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్' (మాగా) ఉద్యమానికి చెందిన కొందరు రిపబ్లికన్లు భారతీయులపై బహిరంగంగా జాతి వివక్ష వ్యాఖ్యలు చేశారని విమర్శించారు. చర్మం రంగును బట్టి అమెరికాలో ఉండే హక్కు లేదని, భారత్‌కు తిరిగి వెళ్లిపోవాలనే తరహా వ్యాఖ్యలు వినిపించాయని గుర్తుచేశారు.ఇలాంటి వ్యాఖ్యల వల్ల అమెరికాలోని భారతీయులు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొన్నారని చెప్పారు.

'ఇది కేవలం ఓట్ల చోరీ కాదు పౌరుల హక్కుల చోరీ' సంక్షేమ పథకాలకు ఓటర్ ఐడీ లింక్‌పై రాహుల్ ఫైర్

న్యూఢిల్లీ:ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ఆధార్ కార్డుకు బదులుగా ఓటర్ ఐడీ కార్డుతో ముడిపెట్టాలన్న ప్రతిపా దనను కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తప్పు బట్టారు. దీని వెనుక పౌరుల ఓటు హక్కును, ప్రాథమిక హక్కులను కాలరాసి శాశ్వతంగా అధికారాన్ని అంటిపె ట్టుకుని ఉండే లోతైన కుట్ర దాగి ఉందని ఆరో పించారు. బీజేపీకే మెజారిటీ వచ్చేలా ఓటర్ల జాబితాను తయారు చేస్తున్నారని, ఇప్పుడు అదే జాబితా ఆధారంగా ప్రజలకు సంక్షేమ పథకాలు ఇవ్వాలా వద్దా అనేది నిర్ణయించబోతున్నారని రాహుల్ ఆందో ళన వ్యక్తం చేశారు. ఓటు అనేది పౌరుల హక్కు అని, పేదవాడి పెన్షన్‌ను ఓటర్ కార్డుకు బాని సగా మార్చలేరని ఆయన తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఈ హక్కుల చోరీని తాము ఎట్టిపరిస్థితుల్లోనూ జరగనివ్వబో మని తేల్చి చెప్పారు. గల్లీకో సంస్థ ఐదు నిమిషాల్లోనే ఆధార్ కార్డులు తయారు చేసి ఇస్తోందని, అందుకే ఆధార్ బదులు బయోమె ట్రిక్, ఓటర్



ఐడీ ఆధారంగా సంక్షేమ పథకా లను అమలు చేస్తామని కేంద్రమంత్రి లలన్‌సి ంగ్ మాట్లాడిన వీడియోను రాహుల్ గాంధీ పంచుకున్నారు. 'ముసుగులో లక్షలాది మంది పేర్లను ఓటర్ల జాబితాల నుంచి తొలగిస్తున్నారు. దీన్ని ఆపక పోతే, ఇంకా ఎంతమంది పేర్లను తొలగిస్తారో తలియదు. బీజేపీని గద్దె దించాలని నిర్ణయిం చుకున్న వారి పేర్లను ప్రత్యేకంగా ఎంపిక చేసి తొలగిస్తారు. పేరు తొలగిస్తే ఓటు పోయినట్టే, ఓటు పోతే హక్కుల పోయినట్టే. ఫలితంగా ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకునే వ్యవస్థ పోయి, ప్రభుత్వమే తనకు నచ్చిన ప్రజలను ఎన్నుకునే పరిస్థితి వస్తుంది. ఈ రోజు పంచాయతీ రాజ్ పథకాలతో మొదలుపెట్టి, రేపు రేషన్, పెన్షన్లు, ఉపాధి హామీ, ఇళ్లు, స్కాలర్‌షిప్‌లు, రిజర్వేషన్లకు కూడా దీన్ని వర్తింపజే స్తారా? పేదవాడి పెన్షన్ ఓటర్ కార్డుకు బానిస కాకూడదు. ఇదంతా ఎన్నికల్లో గెలవడానికి చేసే రాజకీయాలు కాదు, ఎన్నికలను దొంగిలించడా నికి ఏర్పాటు చేసిన శాశ్వత వ్యవస్థ. ఈ కుట్ర చాలా లోతుగా పాతుకుపోయింది. అసలు ఓటర్ల జాబితాలు నిష్పక్షపాత ఎన్నికల సంఘం చేతిలో ఉండాలి, కానీ ఇప్పుడు అవి 'మోదీ ప్రభుత్వ ఉద్యోగి అయిన జ్ఞానేశ్ కుమార్' చేతిలో ఉన్నాయి. ఓట్ల దొంగతనంలో బీజేపీతో కుమ్మక్కైన అతడిని 'సాక్ష్యాలతో సహా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నాం."– రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ అగ్రనేతకాలుష్య నివారణకు సంస్కరణలు అవసరంఇదిలా ఉండగా, దేశంలో రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆందోళన వ్యక్తం చేశారు. దేశ రాజధానిలో కాలుష్యం కోరలు చాస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని నివారించడానికి, దాదాపు ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన జాతీయ స్వచ్ఛా వాయు కార్యక్రమానికి తక్షణ సంసనిరసనను తెలియజేసే బాధ్యత ఇప్పుడు ఆయా రాష్ట్రాల ఓటర్లపైనే ఉందని పేర్కొంది. మోదీ ప్రభుత్వ హయాంలో సామాన్యుల జీవితాలు ద్రవ్యోల్బణం, అప్పుల్లో చిక్కుకుపోయాయని కాంగ్రెస్? ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్? ఆరోపించారు. కూరగాయలు, పండ్లు, పప్పులు, వంట నూనె, పాలు, పిండి వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల భారంతో పేద, మధ్యతరగతి ప్రజల నడుము విరిగిపోతోందని అన్నారు.

కర్ణాటకలో ఆర్టీసీ చార్జీల బాదుడు.. నవంబర్ 5 నుంచి కొత్త రేట్లు!



బెంగళూరు : కర్ణాటకలో కాంగ్రెస్ సర్కార్ ప్రజ లపై మరో బాదుడుకు సిద్ధమైంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే ఆర్టీసీ బస్సు చార్జీలు ఈనెల 5 నుంచి పెరుగుతాయని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి బైరతి సురేశ్ ఆదివారం వెల్లడించారు. ఏడాదిలో ప్రభుత్వం ఐదుసార్లు డీజిల్ ధరలను పెంచడంతో నాలుగు కార్పొరేషన్లకు రూ.2 వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. ఇప్పటికే సంస్థలు రూ.9,000 కోట్ల నష్టాలలో కూరుకుపోయి ఉన్నాయని చెప్పారు.ఈ పరిస్థితుల్లో టికెట్ చార్జీలు తప్పక పెంచాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన పేర్కొన్నారు. ధరలు పెంచే అధికారాన్ని ముఖ్యమంత్రి రవాణా శాఖకే అప్పగించిన క్రమంలో గత వారం మంత్రివర్గం సమావేశమై బస్ చార్జీల పెంపుపై చర్చించిందని తెలిపారు. అయితే చార్జీలు ఎంత నవంబర్ 4న నిర్ణయం తీసుకుంటామన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం అందజేసే శక్తి కారణంగా, పురుష ప్రయాణికుల శాతం 48 నుంచి 36 శాతానికి తగ్గిందని పేర్కొన్నారు.

ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీ నియామకాలపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

ఢిల్లీ: ఎన్సీఎల్టీ , ఎన్సీఎల్ఏటీ (పనితీరుపై సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్సీఎల్టీ, ఎన్సీఎల్ఏటీలను కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పూర్తిగా హైజాక్ చేసిందంటూ సంచలన వ్యాఖ్యలు చేసింది. ట్రైబ్యునళ్ల స్వయంప్రతిప త్తిపై ప్రశ్నలు సంధిస్తూ, కాంట్రాక్టు నియామ కాలతో జ్యుడీషియల్ సభ్యులను ఇబ్బందుల కు గురిచేయడంపై సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా కాంట్రాక్టు నియామకాలను తక్షణమే నిలిపివేయాలని సూచించారు.యూపీఎస్సీ , ఎస్ఎస్సీ ద్వారా పారదర్శకంగా, క్రమబద్ధమైన నియామకాలు చేపట్టాలని సీజేఐ సూచించారు. ట్రైబ్యునళ్ల అధ్యక్షులకే నియామకాల విషయంలో పూర్తి స్వయంప్రతిపత్తి ఉండాలని స్పష్టం చేశారు. కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ట్రైబ్యునళ్లను తన ఆధీనంలో ఉంచుకోవాలని చూడటం శోచనీయమని సీజేఐ ధర్మాసనం మండిపడింది. తాత్కాలిక ఉపశమనంగా ప్రభుత్వ శాఖల నుంచి డిప్యుటేషన్‌పై సిబ్బందిని తీసుకోవాలని సూచించింది. గతంలో కాంట్రాక్టు ఉద్యోగులు ఒరిజినల్ రికార్డులతో పారిపోయిన ఘటనలనూ ధర్మాసనం గుర్తుచేసింది. మరోవైపు, ఆరేళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు సిబ్బందిని రాత్రికి రాత్రే తొలగించవద్దని న్యాయస్థానానికి సీనియర్ అడ్వకేట్ మీనాక్షి అరోరా విజ్ఞప్తి చేశారు.



'ఆంక్షలు విధించడం వల్ల సమస్య పరిష్కారం కాదు'- వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు



దీపావళి వేడుకలతో పాటు పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై ప్రజల్లో మరింత అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. కేవలం ఆంక్షలు విధించడం వల్లే కాలుష్య సమస్య పరిష్కారం కాదని స్పష్టం చేసింది. పండుగల సమయంలో పాటించే ఆచారాలు, పద్ధతులను కూడా పరిశీలించాలని సూచించింది. దిల్లీ వాయు కాలుష్యంపై సుమోటోగా విచారణ జరుపుతున్న భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం ఈ వ్యాఖ్యలు చేసింది. కాలుష్య సంక్షోభానికి ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను నిందించవద్దని హెచ్చరించింది.దిల్లీ-ఎన్‌సీఆర్‌లో వాయు కాలుష్యానికి వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలే ప్రధాన కారణమని సుప్రీంకోర్టు పేర్కొంది. నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్‌పై ఆందోళన వ్యక్తం చేసింది. దిల్లీని గాజియాబాద్, గ్రేటర్ నోయిడా, గురుగ్రామ్, ఫరీదాబాద్ వంటి ప్రాంతాలతో కలిపే రహదారులపై వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటోందని ధర్మాసనం ప్రస్తావించింది. రోడ్లపై తిరుగుతున్న వాహనాల రకాలను పరిశీలిస్తే కాలుష్యానికి ప్రధాన కారణం అర్థమవుతుందని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానిం చారు. "మనం మాట్లాడుతూనే ఉంటాం. కొన్నిసార్లు ప్రకటనలు, సూచనలు చేస్తుంటాం. కానీ అసలు విషయం ఏమిటంటే ఏక్యూఐ ఇప్పటికే 400కి చేరువలో ఉంది" అని ఆయన అన్నారు. కాలుష్యాన్ని నియంత్రించేందుకు తక్షణ, మధ్యకాలిక, దీర్ఘకాలిక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.కాలుష్య నియంత్రణ చర్యల విషయంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రజల ఇబ్బందులను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీంకోర్టు సూచించింది. రోడ్లపై ఆధారపడి జీవనోపాధి పొందే పేద ప్రజలే కాలుష్య సమస్యతో ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ముఖ్యంగా పండుగల సమయంలోనే అనేకమందికి ఉపాధి లభిస్తుందని గుర్తుచేసింది. అందువల్ల కాలుష్య నియంత్రణ పేరుతో పేదల జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా చూడాలని ధర్మాసనం అభిప్రాయపడింది.పంట వ్యర్థాల దహనంపై రైతులకు అవగాహనపంట గడ్డిని కాల్చడం వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించేందుకు రైతులకు అవగాహన కల్పించాలని సుప్రీంకోర్టు సూచించింది. పొలాల్లో పంట వ్యర్థాలకు నిప్పు పెట్టడానికి బదులుగా యంత్రాలను ఉపయోగించేలా ప్రోత్సహించాలని పేర్కొంది. పంట వ్యర్థాలను కాల్చడం వెనుక ఉన్న ఆర్థిక అంశాలను రైతులకు వివరించాలని తెలిపింది. ప్రత్యామ్నాయ పద్ధతులు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తే రైతులు పంట వ్యర్థాలను కాల్చడం మానుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయపడింది.

Printed Published and Owned by Godishala Somaiah Published from H.No 15-76 (V&M)Medipally,(Dist) Medchal Malkajgiri - 500098. Printed at Sree Sesha Sai Enterprises,Plot no 19, IDA Balanagar, Hyderabad Editor: Godishala Somaiah,email: nhnews24@gmail.com ,ph : 9912580066 RNI APTEL/2012/45237